జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
శనివారం 26-4-2025





# భూ సమస్యల సత్వర పరిష్కారానికే భూభారతి చట్టం

- రెండంచెల అప్పీలు వ్యవస్థతో రైతులకు మేలు
- ప్రతి గ్రామంలో నాలుగు రకాల రికార్డుల నిర్వహణ
- అందరికీ కనబడేలా భూముల వివరాలు
-అవగాహన సదస్సుల్లో కలెక్టర్ పమేలా సత్పతి

జమ్మికుంట, ఏప్రిల్25 ( ప్రజాజ్యోతి ):
నిర్ణీత గడువులోగా రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకొచ్చినట్లు కలెక్టర్ పమేలా సత్పత్తి పేర్కొన్నారు. శుక్రవారం జమ్మికుంట మున్సిపల్ కార్యాలయం, ఇల్లందకుంట రైతు వేదికలలో ఏర్పాటు చేసిన భూభారతి చట్టంపై అవగాహన సదస్సుల్లో కలెక్టర్ మాట్లాడారు. ధరణి చట్టంలో నిబంధనలు సరిగా లేకపోవడంతో తమ భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రైతులు కోర్టుల చుట్టూ తిరిగే వారన్నారు.. కేవలం కలెక్టర్ కే బాధ్యతలు అప్పగించడంతో పని భారం పెరిగి దరఖాస్తులు పరిష్కరించలే కపోయామని అన్నారు.

మిగతా 4లో...

# శ్రీ సూర్య ధన్వంతరి ఆలయంలో ఘనంగా కుంకుమ పూజలు

-అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు
-కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలకు లక్కీడ్రా ద్వారా అమ్మవారి శేషవస్త్రం



మిగతా 10లో...



# 'ఉపాధి'లో కోత

- జిల్లాకు 13.99 లక్షల పనిదినాలే కేటాయించిన కేంద్రం
- ప్రతీఏటా 22 నుంచి 26 లక్షల పనిదినాల లక్ష్యం - ఆందోళన చెందుతున్న ఉపాధిహామీ కూలీలు

పెద్దపల్లి,ఏప్రిల్ 25
మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా ఉపాధి పొందుతున్న కూలీలకు ఇక సరిపడా పనులు దొరకవు. ప్రతి ఏటా ఆయా రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం కేటాయించే పనిదినాలను సగానికి కుదించడం కూలీలకు శరాఘాతంగా మారింది. రాష్ట్రానికి 12 కోట్ల పనిదినాలకు బదులు 6.5 కోట్ల పని దినాలను కేటాయించింది. జిల్లాకు 13.99 లక్షల పని దినాలను కేటాయించారు. దీంతో ఉపాధిహామీ కూలీలకు చేతి నిండా పనిదొరికే పరిస్థితి లేదు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన వ్యవసాయ కూలీలు, ఇతరులు ఉపాధిలేక ఇతర ప్రాంతాలకు వలస పోకుండా ఉండేందుకు గాను 2005లో అప్పటి యూపీఏ ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చి చట్టబద్ధత కల్పించింది. ఈ పథకం ద్వారా ప్రతి ఏటా జాబ్ కార్డులు కలిగిన కుటుంబాలకు 100 పనిదినాలు కల్పించాలని లక్ష్యం విధించారు. ఈ పథకం కింద కేంద్రప్రభుత్వమే నిధులను కేటాయిస్తుంది. కేటాయించిన నిధుల్లో 60 శాతం నిధులను కూలీల కోసం, 40 శాతం నిధులను మెటీరియల్ కాంపొనెంట్ పనులకు వెచ్చించాలని చట్టంలో పేర్కొన్నారు. ఏడాదికి సరిపడా ఉపాధి పనులను గుర్తించేందుకు ప్రతి ఏటా నవంబరు, డిసెంబరు నెలలో పనులను గుర్తిస్తారు. కేంద్ర ప్రభుత్వం ఆయా రాష్ట్రాలకు కేటాయించే పని దినాలు, బడ్జెట్‌ను, రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలకు కేటాయిస్తుంది.

## 1.19లక్షల కుటుంబాలకు జాబ్ కార్డులు..

జిల్లాలో 1.19 లక్షల కుటుంబాలకు జాబ్ కార్డులను జారీ చేయగా, వీటిలో 2.44 లక్షల మంది కూలీలు నమోదై ఉన్నారు. ప్రతి ఏటా పెద్దపల్లి జిల్లాకు 20 నుంచి 27 లక్షల వరకు పనిదినాలను లక్ష్యంగా విధిస్తున్నది. ఒక్కో ఏడాది కేటాయించిన పనిదినాలు పూర్తికాకపోగా, మరొక ఏడాది కేటాయించిన పని దినాలు పూర్తయితే, అదనపు పనిదినాలను కల్పించారు. ప్రతి ఏటా కేటాయిస్తున్న పనిదినాల్లో ఈ ఏడాది 40 నుంచి 45 శాతం పనిదినాల్లో కోత విధించడంతో ఉపాధిహామీ కూలీలు లబోదిబోమంటున్నారు. కేవలం 13.99 పనిదినాలను మాత్రమే కేటాయించడం గమనార్హం. గత ఐదేళ్లలో చేపట్టిన పనిదినాలతో పోలిస్తే ఈ ఏడాది కేటాయించిన పనిదినాలు చాలా తక్కువ. 2020-21లో 27.43 లక్షల పని దినాలను కూలీలు సద్వినియోగం చేసుకున్నారు. 2021-22లో 25.60 లక్షల పనిదినాలు, 2022-23లో 23.27 లక్షల పనిదినాలు, 2023-24లో 20.61 లక్షల పనిదినాలు, 2024-25లో 25.55 లక్షల పని దినాలను ఉపాధి హామీ కూలీలు పనిదినాలను సద్వినియోగం చేసుకున్నారు. పనిదినాలను తగ్గించడంపై ఉపాధి కూలీలు మండిపడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ కూలీల పని దినాల్లో కోత విధించడంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు తగ్గనున్నాయి.



# కొబ్బరికాయల వేలంపాట

## కైవసం చేసుకున్న గండె అనిల్



చిగురుమామిడి ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి): మండలంలోని సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మే నెలలో జరిగే శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలసందర్భంగా శుక్రవారం నిర్వహించిన కొబ్బరికాయల సీల్డ్ టెండర్ కం,బహిరంగ వేలం పాటను సుందరగిరి గ్రామానికి చెందిన గందే అనిల్ కుమార్ 40వేల రూపాయలకు కైవసం చేసుకున్నట్లు దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ పాము సత్యనారాయణ,ఈవో కొండపర్తి రాజకుమార్ తెలిపారు.జాతర సందర్భంగా భక్తులు కొట్టే కొబ్బరి ముక్కలను ప్రోగు చేసుకునే హక్కును ఓదెల మండలానికి చెందిన పరుశురాములు అనే గుత్తేదారు 6వేలకు కైవసం చేసుకున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు శ్రీవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను మే 8నుండి 16వరకు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ టెండర్ మే ఒకటి నుండి 31వరకు అమలులో ఉంటుందని, స్వామివారి భక్తులు సహకరించాలని అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శేషం నరసింహ చార్యులు,శేషం నవీన్ అచార్యులు,ఆలయ జూనియర్ అసిస్టెంట్ బూట్ల కవిత శ్రీనివాస్, భక్తులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడికి నిరసనగా జమ్మికుంట లో కొవ్వొత్తుల ర్యాలీ



జమ్మికుంట, ఏప్రిల్25(ప్రజాజ్యోతి): జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రవాదుల దాడి కి నిరసనగా జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా నుండి బస్ స్టాండ్ వరకు శాంతియుత కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. జమ్మికుంట, ఇల్లందకుంట మండలాలలో పనిచేసే ప్రభుత్వ ఉపాధ్యాయులు జమ్మికుంట ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్లు ప్రైవేటు టీచర్లు ఈ శాంతి ర్యాలీలో పాల్గొన్నారు.. వారు మాట్లాడుతూ.. జమ్ము కశ్మీర్? పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఈ దాడితో భారత దేశం అంతా ఒక్కసారిగా ఉలిక్కి పడిందన్నారు.. పహల్గాం సమీపంలోని బైసరన్ లోయలో ఉగ్రవాదులు పర్యాటకులపై పాశవికంగా దాడి చేశారు. తీవ్ర దిగ్భ్రాంతికి లోనవుతు ఉగ్రదాడిలో మరణించిన వారికి సంతాపం తెలిపారు.. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు దెబ్బట రవీందర్, తిరుపతి, ప్రభాకర్, భాస్కర్,సదానందం, ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రహమాన్ ఖాన్, ప్రభుత్వ ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## వివాహిత ను వేధించిన కేసులో వ్యక్తిపై కేసు నమోదు

**వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి లో ఘటన**

**జమ్మికుంట, ఏప్రిల్ 25 ( ప్రజాజ్యోతి )** :వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఇంట్లో తన పిల్లలతో కలిసి ఒంటరిగా ఉన్న ఒక వివాహిత మహిళ ను అదే గ్రామానికి చెందిన పంజాల సమ్మయ్య గౌడ్ అనే వ్యక్తి తన లైంగిక కోరికను తీర్చాలని వేధింపులకు గురి చేయగా వివాహిత మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వీణవంక ఎస్సై తోట తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఒక వివాహేత తన పిల్లలతో ఇంట్లో ఉన్న సమయంలో అదే గ్రామానికి చెందిన పంజాల సమ్మయ్య గౌడ్ అనే వ్యక్తి తన ఇంట్లోకి చొరబడి తన కోరిక తీర్చాలని లైంగికంగా వేధింపులకు గురి చేయడంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు. ఇలాంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# భూ సమస్యల సత్వర పరిష్కారానికే భూభారతి చట్టం

**-రెండంచెల అప్పీలు వ్యవస్థతో రైతులకు మేలు- ప్రతి గ్రామంలో నాలుగు రకాల రికార్డుల నిర్వహణ**

**-అందరికీ కనబడేలా భూముల వివరాలు-అవగాహన సదస్సుల్లో కలెక్టర్ పమేలా సత్పతి**




**జమ్మికుంట, ఏప్రిల్25( ప్రజాజ్యోతి ):** నిర్ణీత గడువులోగా రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకొచ్చినట్లు కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శుక్రవారం జమ్మికుంట మున్సిపల్ కార్యాలయం, ఇల్లందకుంట రైతు వేదికలలో ఏర్పాటు చేసిన భూభారతి చట్టంపై అవగాహన సదస్సుల్లో కలెక్టర్ మాట్లాడారు. ధరణి చట్టంలో నిబంధనలు సరిగా లేకపోవడంతో తమ భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రైతులు కోర్టుల చుట్టూ తిరిగే వారన్నారు.. కేవలం కలెక్టర్ కే బాధ్యతలు అప్పగించడంతో పని భారం పెరిగి దరఖాస్తులు పరిష్కరించలే కపోయామని అన్నారు.

ధరణి చట్టంలో ఉన్న 33 మాడ్యూల్స్ లో తమ సమస్య ఏం మాడ్యూల్ లోకి వస్తుందో తెలియక .. ఎలా ఫిర్యాదు చేయాలో తెలియక రైతులు ఇబ్బంది పడేవారని పేర్కొన్నారు. భూభారతి చట్టంలో తహసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ కు అధికారాలు ఇవ్వడంతో రైతుల సమస్యలు సులువుగా పరిష్కారం అవుతాయని వివరించారు.కొత్త చట్టంలో మనిషికి ఆధార్ మాదిరి భూమికి భూదార్ సంఖ్య కేటాయించినట్లు తెలిపారు. దీంతో భూ ఆక్రమణలకు అడ్డుకట్ట పడుతుందన్నారు. న్యాయ నిపుణులు, రెవెన్యూ ఉన్నతాధికారులు, రైతు సంఘం నాయకులతో సమావేశం నిర్వహించి భూభారతి చట్టం రూపొందించారన్నారు. ధరణి చట్టంలో కబ్జాదారు కాలమ్ అనుభవదారు కాలమ్ పక్కన పెట్టడంతో సమస్యలు తలెత్తాయని.. భూభారతి చట్టంలో మాత్రం క్షేత్రస్థాయిలో సర్వే, విచారణ జరిపిన తర్వాతే భూమి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయనున్నట్లు వివరించారు. ప్రతి గ్రామంలో నాలుగు రకాల రికార్డులను నిర్వహిస్తారని.. ఏటా జరిగే భూమార్పుల రిజిస్టర్, చెరువులు, కుంటలు వంటి భూముల రిజిస్టర్, గ్రామ పహానీ, ప్రభుత్వ భూముల రిజిస్టర్ వంటి రికార్డులు నిర్వహిస్తారన్నారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ సమయంలో తప్పులు జరిగితే అప్పీలు చేసుకునే హక్కు రైతులకు కల్పించారని వివరించారు. రైతులెవరు ఆందోళన చెందవద్దని.. అందరి భూ సమస్యలను పరిష్కరిస్తామని కలెక్టర్ సూచించారు. గతంలో దరఖాస్తులను పరిష్కరించే అధికారం కలెక్టర్ కు మాత్రమే ఉండేదని.. ఇటీవల ప్రభుత్వం డెలిగేషన్ ఆఫ్ పవర్స్ తీసేసి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించే అధికారం తహసిల్దార్, ఆర్డీఓ లకు అప్పగించిందన్నారు. దీంతో జిల్లాలో ఉన్న భూ సమస్యలు 11 వేల నుంచి రెండు వేలకు తగ్గాయని పేర్కొన్నారు. హుజురాబాద్ ఆర్డీఓ రమేష్ బాబు మాట్లాడుతూ.. భారతి చట్టంలో ఉన్న వివిధ సెక్షన్లను వివరించారు. ధరణి చట్టంలో తమ భూముల వివరాలను ఎవరికి కనిపించకుండా బ్లాక్ చేసే అధికారం రైతుకు ఉండేదని.. భూభారతి చట్టంలో బ్లాక్ చేసే అధికారం ఎత్తివేశారన్నారు. దీంతో రైతుల భూముల వివరాలు అందరికీ తెలుస్తాయని వివరించారు. మోకాపై వివాదాలు ఎత్తకుండా చట్టంలో పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఈ సదస్సుల్లో జమ్మికుంట తహసిల్దార్ రమేష్ బాబు, ఇల్లందకుంట తహసీల్దార్ రాణి, అధికారులు, నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.




# ఉగ్రదాడులపై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలి

**- పర్యాటకులపై ఉగ్రవాదుల దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం -సుందరగిరి సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి ఎనగందుల రాజు**



**చిగురుమామిడి ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి):** జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ వద్ద జరిగిన ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య అని,పూర్తిస్థాయిలో విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం సీరియస్ గా తీసుకోవాలని సిపిఐ పార్టీ సుందరగిరి గ్రామ శాఖ కార్యదర్శి ఎనగందుల రాజు కోరారు.శుక్రవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరిలో విలేకరులతో రాజు మాట్లాడుతూ ఈ దాడిని సిపిఐ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని,దేశ సమైక్యతను దెబ్బతీసే ఉగ్రవాద చర్యలను ఎట్టి పరిస్థితుల్లో సహించరాదని అన్నారు.పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు చేసిన ఈ దాడి, దేశ శాంతి భద్రతలను భంగ పరిచే విధంగా ఉందని,రాజకీయాలకు అతీతంగా,ఈ దాడులకు వ్యతిరేకంగా అందరూ ఐక్యంగా పోరాడవలసిన సమయం ఆసన్నమైందని వారి స్పష్టం చేశారు. బాధితులకు తగిన న్యాయం జరిగే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ముష్కరులపై కఠిన చర్యలు తీసుకోవాలని,భవిష్యత్తులో ఇటువంటి దాడులు జరగకుండా పూర్తిస్థాయిలో సైనికులను రిక్రూట్మెంట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ ఘటనలో మరణించిన బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# పౌష్టికాహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యం

**– చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలి-ప్రభుత్వ ఔషధాలను అర్హులకు అందించాలి**

**-శుక్రవారం సభలో కలెక్టర్ పమేలా సత్పతి**





**జమ్మికుంట, ఏప్రిల్25 ( ప్రజాజ్యోతి ):** ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకుంటే రోగాల బారిన పడకుండా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం ఇల్లందకుంట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన శుక్రవారం సభలో కలెక్టర్ మాట్లాడారు. రూ.40 వేల విలువైన 54 రకాల వైద్య పరీక్షలను ఆరోగ్య మహిళ కార్యక్రమం కింద ఉచితంగా అందిస్తున్నామని మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దని.. ఆరు నెలలకు ఒకసారి ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్యాన్సర్, ట్యూమర్ వంటి ప్రమాదకర వ్యాధులను సకాలంలో గుర్తించి చికిత్స పొందితే నయం చేసుకోవచ్చని పేర్కొన్నారు.. ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల వరకు వైద్య సహాయం ప్రైవేట్ ఆస్పత్రుల్లోనూ పొందవచ్చన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం, పూర్వ ప్రాథమిక విద్య అందిస్తున్నామని చిన్నారులను కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఇల్లందకుంటలో ఏడుగురు చిన్నారులు తక్కువ ఎత్తుతో, 9 మంది పోషకాహార లోపంతో బాధపడుతున్నట్లు తెలిపారు.. అబా కార్డులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రైవేటు కంటే నాణ్యమైన ఔషధాలను ప్రభుత్వం సరఫరా చేస్తుందని.. వీటిని అర్హులకు చేరవేయాలని వైద్య సిబ్బందిని, ఆశ వర్కర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో పలువురికి వైద్య పరీక్షలు చేశారు. వైద్య శిబిరం వద్దకు వెళ్లి కలెక్టర్ పలు వివరాలు తెలుసుకున్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, పర్వీన్, తహసీల్దార్ రాణి ,జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ, వైద్యాధికారి డాక్టర్ తులసిదాస్, పల్లె దవాఖాన దావకాన వైద్యులు కళ్యాణ్, హిమజ ప్రతాప్, శ్యామల, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న ఎమ్మెల్యే పై చర్యలు తీసుకోవాలి

**-ఎంపీడీవో కి ఫిర్యాదు చేసిన యువజన కాంగ్రెస్**

**జమ్మికుంట, ఏప్రిల్25( ప్రజాజ్యోతి ):** హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తన పదవిని అడ్డుపెట్టుకొని అధికార దుర్వినియోగం చేస్తున్నారని హుజురాబాద్ ఎంపీడీవో కి యువజన కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 27న హనుమకొండ జిల్లా ఎల్కాతుర్తి లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు తరలిరావాలని ప్రచారం చేయడంలో భాగంగా హుజురాబాద్ మండలంలోని సింగపూర్ గ్రామం నుండి చిన్నపాపయ్యపాలి గ్రామం వరకు, పరకాల క్రాస్ రోడ్ నుండి కందుగుల గ్రామం వరకు రహదారులకు ఇరువైపుల గల చెట్లకు గులాబీ కలర్ కెమికల్స్ రంగుని ఎమ్మెల్యే దగ్గరుండి వేయించడం పై నాయకులు మండిపడ్డారు.. హరితహారం లో భాగంగా రోడ్డుకి ఇరువైపులా ప్రయాణికులకు స్వచ్ఛమైన గాలి నీడను అందించడం కోసం ఏర్పాటుచేసిన చెట్లని బిఆర్ఎస్ బహిరంగ సభ ప్రచారానికి వాడుకోవడం సిగ్గుచేటాని విమర్శించారు..అ రంగులో ఉన్నటువంటి కెమికల్స్ వల్ల చెట్లు చనిపోయే ప్రమాదం ఉందని యువజన కాంగ్రెస్ నాయకులు సహజమైన తెలుస్తున్నామని



తీసుకెల్లి గులాబీ కలర్ వేసిన ప్రతి చెట్లకు వేశామని తెలిపారు.. అధికార దుర్వినియోగానికి పాల్పడిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో కి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు చిన్నాల శ్రీకాంత్, నియోజికవర్గ కార్యదర్శి ఉమ్మడి సందీప్, హుజురాబాద్ మండల అధ్యక్షులు పంజాల అరవింద్, ఇల్లందకుంట మండల ఉపాధ్యక్షులు వాలసాని సుమన్, జమ్మికుంట మండల ఉపాధ్యక్షులు దేవునూరి వినయ్,అకినపల్లి శ్యామ్, జమ్మికుంట పట్టణ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు బీసాడి వంశీ కృష్ణ పాల్గొన్నారు.

# పని దినాలు కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి

**ఐదవ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదునూరి రవి**

**ఎన్టిపిసి, (ప్రజా జ్యోతి), ఏప్రిల్ 25 :** రామగుండం 5వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి రవి ఆధ్వర్యంలో బాధితురాలు కనకతారకు ఎన్టిపిసి యాజమాన్యం పని దినాలు కల్పించేలా కృషి చేయాలని ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం నవంబర్ 18 న ఎన్ టి పి సి భూ నిర్వాసితుడు ఈదునూరి రాజయ్య అనే కాంట్రాక్ట్ కార్మికుడు ప్లాంట్ లో విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ఆరోజు జరిగిన ఒప్పందంలో రాజయ్య భార్యకు పని ఇస్తామని జేఏసీ చర్చల్లో భాగంగా ఎన్ టి పి సి యాజమాన్యం తెలిపింది. అయితే వారి భార్యకు పని కల్పించారు కాని నెలకు15 రోజుల పని దినాలు మాత్రమే పని



దినాలు ఇస్తున్నారని దాంతో చాలీచాలని వేతనంతో కుటుంబం వెళ్లదీయడం కష్టంగా ఉంటుందని తెలిపారు. తను ఏడిఎం ఎన్టి పి సి హౌస్ కీపింగ్ లో ఎస్ డి ఎంటర్ప్రైజెస్ కాంట్రాక్టర్ వద్ద వద్ద పని చేస్తుందని, నెలకు కచ్చితంగా 26 పని దినాలు వచ్చె విధంగా చూడాలని కోరారు. ఆయనతోపాటు బాధితురాలు కనక తార, 2వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మడిపల్లి మల్లేష్ తదితరులు ఉన్నారు.

# ప్రపంచ మలేరియా దినోత్సవ అవగాహన ర్యాలీ

**మండల ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అమరేందర్**

**ముత్తారం ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని ప్రాథమిక కేంద్రం సిబ్బంది ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న ఆదేశాల మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అమరేంద్ర రావు తన యొక్క సిబ్బందితో




కలిసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి అడవి శ్రీరాంపూర్ చౌరస్తా మీదుగా ఎంపీడీవో ఆఫీస్ నుండి గ్రామపంచాయతీ వరకు మలేరియా అవేర్నెస్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మలేరియా వ్యాధిపై అవగాహన కల్పిస్తూ నినాదాలు చేశారు. మండల ప్రజలు ఇంటి పరిసర ప్రాంతాలను అన్నివేళలా పరిసర శుభ్రంగా ఉంచుకోవాలని డ్రైడే పాటించాలని ఇంటి చుట్టూ నీటి నిలువలు ఉండకుండా చూసుకోవాలని మురికి నీటిలో ఆయిల్ ఫాల్స్ వేసుకోవాలని దోమతెరలు వాడాలని మరియు ముఖ్యంగా దోమలు అభివృద్ధి చెందకుండా వారంలో రెండుసార్లు పాత నీరు నిలువ ఉండకుండా, పడబోసి మళ్లీ పట్టుకోవాలని దోమలు మరియు ఈగల అభివృద్ధిని అరికట్టే చర్యలు తీసుకోవాలని అనేక అంశాలపై ప్రజలకు మెడికల్ ఆఫీసర్ అవగాహన కల్పించరు ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్స్ గ్రేసీమని ఫార్మసిస్ట్ జగదీష్ ల్యాబ్ టెక్నీషియన్ అనిల్ స్టాఫ్ నర్స్ రవళి మరియు ఝాన్సీ హెల్త్ అసిస్టెంట్ ఎం శ్రీనివాస్ వైద్య సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# అధిక ఎండల దృష్ట్యా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

**మున్సిపల్ కమిషనర్ నాగరాజు**

**చొప్పదండి, ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి):** ప్రభుత్వం ఆదేశాల మేరకు అధిక ఎండల దృష్ట్యా ప్రజలకు తగిన సూచనలు చేస్తున్నట్లు చొప్పదండి మున్సిపల్ కమిషనర్ కే. నాగరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు బయటకు వెళ్ళవద్దని సూచించారు. ఒకవేళ వెళ్ళవలసి వస్తే టవల్ లేదా టోపీ ధరించాలని అన్నారు. పనులు ఉంటే ఉదయం సాయంత్రం వేళల్లో చేసుకోవాలని, డిహైడ్రేషన్ నివారించడానికి నీరు ఎక్కువగా తాగాలని, ఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. ఎండాకాలంలో కాటన్ దుస్తులు ధరించడం మంచిదన్నారు. చల్లని ప్రదేశాల్లో ఉండడం శ్రేయస్కరమన్నారు. వడగాల్పుల బారిన పడకుండా ఉండాలని కోరారు. రేకుల షెడ్లు కలిగిన యజమానులు అధిక వేడి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భవన నిర్మాణ కార్మికులు మధ్యాహ్నం 12 గంటల నుండి మూడు గంటల వరకు ఎండ తగిలే ప్రదేశంలో పని చేయవద్దని సూచించారు.

# అంగన్వాడి కేంద్రంలో “శుక్రవారం సభ”



**చొప్పదండి, ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం ఆర్నకొండ పరిధిలోని నోముల రాజయ్య పల్లి అంగన్వాడీ కేంద్రంలో “శుక్రవారం సభ” నిర్వహించారు. పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు .మహిళలకు ఆరోగ్య మహిళ కార్యక్రమం గురించి వివరించారు. 18 సంవత్సరాలు దాటిన మహిళలందరూ ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీ కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ కడారి సరోజన, ఆశా కార్యకర్త మంజుల తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

-ఇంటి నిర్మాణ ప్రతి దశలో ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుంది

-ఇందిరమ్మ ఇండ్ల కోసం గ్రీన్ ఛానల్ ద్వారా నిధుల విడుదల

-4 విడత లలో ఇందిరమ్మ ఇండ్లకు నిధుల విడుదల

-కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో మోడల్ ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ 25:** పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడతలో అత్యంత నిరుపేదలను ఎంపిక చేసి ఇండ్లు మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నిర్మించిన మోడల్ ఇందిరమ్మ ఇంటిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నమూనాను మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నిర్మించామని, మొదటి విడతలో ప్రభుత్వం మంజూరు చేసే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం గురించి అవసరమైన సలహాలు మరియు మేస్త్రి లకు జిల్లా లోని నాక్ సెంటర్ ద్వారా పూర్తి స్థాయిలో శిక్షణ అందిస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ కమిటీలతో సమన్వయం చేసుకుంటూ గ్రామాలకు మొదటి విడతలు కేటాయించిన ఇందిరమ్మ ఇండ్ల సంఖ్య ఆధారంగా తుది లబ్ధిదారులను ఎంపిక చేసి జిల్లా ఇంచార్జి మంత్రి ఆమోదంతో ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు.మొదటి విడతలో సోంత జాగా ఉండి సొంత ఇల్లు లేని అత్యంత నిరుపేదలకు, కుటుంబానికి ఒక ఇల్లు మాత్రమే మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఇంటి నిర్మాణంలో కూడా ప్రతి దశలో లబ్ధిదారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇసుక , ఇతర సామాగ్రి ఎక్కడా లోటు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. మండలాలో ఎంపిక చేసిన పైలట్ గ్రామాలలో గ్రౌండింగ్ పూర్తి చేసి బేస్మెంట్ వరకు నిర్మించిన లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి లక్ష రూపాయల ఆర్థిక సహాయం కూడా అందిందని అన్నారు. ఇప్పటి వరకు పెద్దపల్లి జిల్లాలో 168 లబ్ధి దారులు బేసిమెంట్ నిర్మాణం చేసిన లబ్ధి దారులను ప్రతిపాదించగా ప్రభుత్వం నుండి 100 మంది లబ్ధి దారులకు ఒక్కరికీ 1 లక్ష రూపాయల చొప్పున జిల్లాకు 1 కోటి రూపాయలు విడుదల అయ్యాయని, మిగతా లబ్ధి దారులు పనులు ప్రారంభించాలని తెలిపారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, ప్రజలు ప్రభుత్వం అందించే 5 లక్షల రూపాయలలో నాణ్యమైన ఇంటి నిర్మాణం చేసుకోవాలని, పేదలు ఇంటి నిర్మాణాన్ని కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ, 10 సంవత్సరాల గత ప్రభుత్వ హయాంలో ప్రజలు పడిన ఇబ్బందులు గమనించి ప్రజా ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇండ్ల అందించాలని లక్ష్యంతో 4 లక్షల 50 వేల ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని , ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మంజూరు చేశామని అన్నారు.ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని అన్నారు. గతంలో 2004 నుంచి 2014 మధ్యలో సుమారు 23 లక్షల ఇందిరమ్మ ఇండ్ల కట్టించామని . ఇంటిలో నివసించే ప్రజలే నిర్మాణం చేసుకునేలా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ఇంటి నిర్మాణానికి ఎటువంటి నిబంధనలు లేవని, 400 చదరపు అడుగులు తగ్గకుండా స్థలంలో ఒక బాత్ రూమ్, ఒక కిచెన్ ఉండేలా నిర్మాణం చేసుకోవాలని తెలిపారు. పేదలకు 4 విడత లలో ఇందిరమ్మ ఇండ్ల ఆర్థిక సహాయం అందుతుందని, ఫౌండేషన్ వేసిన తర్వాత లక్ష రూపాయలు, కిటికిలు వేసిన తర్వాత లక్ష పాతిక వేలు, స్లాబ్ దశ చేరిన తర్వాత లక్ష 75 వేల రూపాయలు , ఇండ్లు పూర్తి చేసిన తర్వాత మరో లక్ష రూపాయల మొత్తం ఐదు లక్షల సహాయం పేదలకు ఇంటి కోసం అందుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఆర్థికంగా ఎటువంటి ఇబ్బందులు ఉన్న గ్రీన్ ఛానల్ లో నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన మాట మేరకు దేశంలో ఎక్కడా లేని విధంగా ఒకే సారి 20 వేల కోట్ల రైతు రుణాలను మాఫీ చేశామని అన్నారు. 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచితంగా బస్సులలో ప్రయాణం వంటి పథకాలను అమలు చేశామని ఎమ్మెల్యే గుర్తు చేశారు. నిరుద్యోగ యువతకు దేశంలో ఎక్కడా లేనివిధంగా మొదటి సంవత్సరంలోనే 56 వేల ఉద్యోగాలను కల్పించామని అన్నారు. గత ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలను సైతం పూర్తి చేసి పేదలకు అందిస్తున్నామని తెలిపారు. గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు భారీగా పెంచామని అన్నారు. గతంలో ప్రభుత్వాలు తెచ్చిన అప్పులకు వడ్డీలు కడుతూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, పేదల అభివృద్ధికి కోసం పనిచేసే ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు అందించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ బి.గంగయ్య,ప్రాజెక్ట్ డైరెక్టర్ హౌసింగ్ రాజేశ్వర్, తహసీల్దార్, ఎంపీడీఓ., ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి బియ్యం వితరణ



**కోనారావుపేట:ఏప్రిల్.25(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని నిమ్మ పెల్లి గ్రామానికి చెందిన మల్యాల సురేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు విరగడంతో గత రెండు మాసాలుగా మంచానికే పరిమితం కావడంతో రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి కావడంతో అతని కుటుంబం తినడానికి ఇబ్బంది పడుతున్నారని తెలుసుకున్న కొందరు సామాజిక నాయకులు పెంతాల శ్రీనివాస్ ఎండి అజీమ్ భానోత్ నరేష్ గూడూరి నరహరి బాసెట్టి నాగరాజు అవధూత శ్రీధర్ మల్లయ్య ఆ నిరుపేద కుటుంబానికి బియ్యం అందజేశారు నిరుపేద అయిన సురేష్ కు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## పదవతరగతి మిత్రుల ఆర్థిక సాయం



**చొప్పదండి, ఏప్రిల్ 25 ( ప్రజా జ్యోతి):**లక్షెట్టిపేట మండలం దొనబండ గ్రామానికి చెందిన పరాంకుశం శారద (కాట్నపల్లి ఆడబిడ్డ) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన విషయం విధితమే. అనాథగా మారిన వారి కూతురుకి శారదతో కలిసి 10వ తరగతి వరకు కాట్నపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 2003-04 బ్యాచ్ కి చెందిన విద్యార్థులు రు.20,000 ఆర్థిక సహాయం అందించారు.

## భూభారతి దేశంలోనే విప్లవాప్త కమైన మార్పు

**జిల్లా కలెక్టర్ శ్రీహర్ష ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు**



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 25:**భూభారతి ఒక విప్లవాత్మకమైన మార్పు అని దీనితో రైతుల యొక్క భూ సమస్యలు తీరు తాయని జిల్లా కలెక్టర్ శ్రీహర్ష ఎమ్మెల్యే చింతకుంట విజయంరమణరావులం అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో భూభారతిపై అవగాహన సదస్సు శుక్రవారం రోజున నిర్వహించారు అవగాహన కల్పించారు అనంతరం కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా జయంతు కలెక్టర్ వేణు ఆర్డిఓ వెంకటేష్ తహసిల్దార్ జగదీశ్వరరావు డిప్యూటీ తాసిల్దార్ శంకర్ ఆర్ ఐ లు రాజేందర్ నిహారిక సూపర్డెంట్ అజీమ్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మాజీ జెడ్పిటిసి లంక సదయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనివేని సదయ్య సింగిల్ విండో చైర్మన్ సాధువు రామచంద్ర రెడ్డి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి వివిధ గ్రామాల మాజీ సర్పంచ్ ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పహాల్గాం మృతులకు కొవ్వొత్తులతో నివాళి

**ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం**

**శనివారం పట్టణ బంద్**



**చొప్పదండి, ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి):** జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గాం ప్రాంతంలో హిందువులపై ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ గురువారం రాత్రి స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా వద్ద చొప్పదండి విశ్వహిందూ పరిషత్ శాఖ ఆధ్వర్యంలో ఉగ్రదాడిలో మరణించిన వారికి క్రొవత్తుల నివాళులు అర్పించారు. అనంతరం ఉగ్రవాద దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులు పడకంటి క్రిష్ణ మాట్లాడుతూ భారతదేశ అంతర్గత భద్రతను దెబ్బ తీసే విధంగా ఉగ్రవాదులు హిందువులను గుర్తించి కాల్చి చంపడం హేయమైనదని దీనికి ప్రతిఘటనగా రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదాన్ని అణిచివేయాలని కోరారు.ఉగ్ర దాడికి నిరసనగా శనివారం రోజున నిర్వహించే చొప్పదండి పట్టణ బంద్ లో హిందూ బంధువులు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వి.హి.ప నాయకులు కొల్లూరి ఆనందం, గుర్రం ఇంద్రసేనా రెడ్డి, గుర్రం హన్మంతరెడ్డి, కొండ గంగయ్య, చెట్ల రాంకిషన్, కోక్కుల కనకయ్య, దూస రాము, ఉడుత శంకరయ్య, చేటపెల్లి కిషన్, సిరిపురం శ్రీనివాస్, గుర్రం రాజశేఖర్ రెడ్డి, బొల్లం సాంబమూర్తి, ఒల్లాల జగన్, మహేష్, మారంపెల్లి నాగభూషణం, పొన్నాల తిరుపతి, సాయి, కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం

**- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**







**వెంకటాపురం,ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి) :**
ములుగు జిల్లా వెంకటాపురం మండలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంలో భూములకు సంబంధించిన అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ అన్నారు.శుక్రవారం మండలంలోని పాత్రపురం రైతు వేదికలో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సులో భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకట్రావుతో కలిసి పాల్గొన్నారు.భూ భారతి ఆర్ఓఆర్ చట్టాలపై రైతులకు అవగాహన కల్పించారు.చట్టంలో గల ముఖ్య విషయాలను క్లుప్తంగా వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ధరణి పరిష్కరించలేని సమస్యలను భూ భారతిలో సరి చేసే అవకాశం ఉందని తెలిపారు.రైతు పట్టాదారు పాస్ పుస్తకం కలిగి ఉండి విస్తీర్ణములో హెచ్చుతగ్గులు ఉంటే తక్షణమే పరిష్కరించవచ్చని తెలిపారు.గతంలో సెటిల్మెంట్ పట్టాలు ఉన్న రైతులు ధరణిలో పట్టా మార్పు చెంది వస్తుందనే దానికి కూడా పరిష్కారం వెంటనే లభిస్తుందని అన్నారు.రైతులు సాగు చేసుకునే భూములలో గతంలో సెటిల్మెంట్ భూమి అని ఉండేవి.ఇప్పుడు గవర్నమెంట్ భూమి అని చూపిస్తుందనే వాటికి రెవెన్యూ శాఖ వారు పరిశీలించి పరిష్కరిస్తారని అన్నారు.రైతులు పట్టాల కోసం గతంలో ఉన్న ఆధారాలను జతపరుస్తూ స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.భూమి పొజిషన్లో ఒకరు ఉండి పట్టా మరొకరి పేరున వచ్చిన సందర్భాలు చాలా ఉన్నాయని,అలాంటి సమస్యలకు భూభారతలో వెంటనే పరిష్కారం దొరుకుతుందని అన్నారు.వారసత్వ భూములకు సంబంధించిన వాటిని వారసత్వంలో కుటుంబ సభ్యులు అందరూ ఒప్పుకున్న తర్వాతనే పరిష్కారం అవుతుందని అన్నారు.సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఒక సంవత్సరం గడువు ఇచ్చిందని,ఎవరు ఆందోళన చెందవద్దని తెలిపారు.భూభారతి చట్టంలో సమస్యలన్నీ స్థానికంగానే పరిష్కారం అవుతాయని,ఒకవేళ అక్కడ భూమి కలిగిన ఆసామి తృప్తి చెందని యెడల పై అధికారులను ఆశ్రయించే అధికారం భూభారతి చట్టంలో ఉందని తెలిపారు.స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో న్యాయం జరగకపోతే ఆర్డీవో కార్యాలయం,అనంతరం జిల్లా కలెక్టర్ ను ఆశ్రయించవచ్చని అన్నారు.గతంలో చాలాచోట్ల భూ రికార్డులలో ఒకచోట తప్పుడుగా పేరు నమోదు అయిన వారు అదే అలుసుగా తీసుకొని అక్రమ పట్టాలు చేయించుకొని పట్టాదారుగా కొనసాగుతున్నారని,భూభారత్ చట్టంలో అలాంటి పట్టాదారులను తొలగించబడుతుందని అన్నారు.రైతులకు వెసులుబాటుగా సెకండ్ లెవెల్ అప్పీల్ సిస్టం ఉందని తెలిపారు.భూభారతి చట్టానికి అటవీ భూములకు ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.భూమి గల రైతుకు పట్టాతో పాటు భవిష్యత్తులో భూధార్ కార్డు ఇవ్వబడుతుందని ఇందులో సర్వేనెంబర్,పట్టాదారు పేరు,విస్తీర్ణం,భూమి పొజిషన్,డిజిటల్ సర్వే రికార్డు పొందవలసి ఉంటుందని అన్నారు.రైతులు తొందరపడకుండా సమస్యలను పరిష్కరించుకోవడానికి ప్రభుత్వం సమయం ఇవ్వడం జరిగిందని,ఎవరు బ్రోకర్లను ఆశ్రయించి మోసపోవద్దని తెలిపారు.సమస్యల పరిష్కారం కోసం జిల్లా స్థాయిలో రైతుల కోసం ప్రభుత్వం వీరికి సహాయంగా ఒక ప్రత్యేక వింగ్ ఏర్పాటు చేయబడిందని తెలిపారు.ప్రభుత్వం కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు,రిజిస్ట్రేషన్,ముటేషన్,ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు,సాదా బైనామా వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు.నిరుపేదలు కుటుంబ పోషణ కోసం సాగు చేసుకునే ప్రభుత్వ భూములు,అసైన్మెంట్ భూములను కొనుగోలు చేసినట్లయితే అలాంటి భూములను కొన్న వాళ్ల పేరుమీద పట్టా చేయడం కుదరదని తెలిపారు.గతంలో భూములకు సంబంధించి రిజిస్టర్లో మార్పులు చేర్పులు చేసేవారని అలాంటి మా దృష్టికి కూడా కొన్ని వచ్చాయని తెలిపారు.అలాంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే ప్రభుత్వ పరంగా శిక్షార్పులు అవుతారని అన్నారు.అనంతరం రైతుల సమస్యలను అడిగి తెలుసుకుని సలహాలు,సూచనలు చేశారు.అనంతరం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ..ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు.రాష్ట్రంలోని రైతుల ప్రయోజనాల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు.ఈ సందర్భంగా 15 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వెంకటాపురం తహసిల్దార్ లక్ష్మీ రాజయ్య,ఎంపీడీవో రాజేంద్రప్రసాద్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్,జిల్లా ఉపాధ్యక్షులు మన్యం సునీల్,నాయకులు శ్రీరాముల రమేష్,వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు,రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్ పర్యటన సందర్భంగా వెంకటాపురం సి.ఐ బండారి కుమార్,ఎస్సై కొప్పుల తిరుపతిరావు ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

# రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించండి

**కలెక్టర్ పమేలా సత్పతి**



**ఇల్లందకుంట,ఏప్రిల్25( ప్రజాజ్యోతి ):**
ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బందులు రాకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఇల్లందకుంట లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందిని అడిగి కేంద్రానికి వచ్చిన ధాన్యం, సన్న రకాలు, కల్పిస్తున్న సౌకర్యాలు తెలుసుకున్నారు. అనంతరం ధాన్యంలో తేమశాతం స్వయంగా పరిశీలించారు. నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. తహసీల్దార్ రాణి, కేంద్ర ఇన్చార్జి అశోక్ తదితరులు ఉన్నారు.

# హెడ్ కానిస్టేబుల్ సదయ్య కు ఏఎస్ఐ గా పదోన్నతి

**సిపి చేతుల మీదుగా స్టార్ అలంకరణ.**




**జమ్మికుంట, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి) :**జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న సదయ్య కు ఏ ఎస్ ఐ గా పదోన్నతి పొందారు... శుక్రవారం కరీంనగర్ సీపీ గౌస్ చేతుల మీదుగా ఏ ఎస్ ఐ గా స్టార్ అలంకరించుకొని ఏఎస్ఐ బాధ్యతలు స్వీకరించారు. 1989 లో పోలీస్ శాఖలో కానిస్టేబుల్ గా విధులలో చేరి వివిధ పోలీస్ స్టేషన్ లలో పనిచేస్తూ 2014 వ సంవత్సరంలో హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొంది తన సేవలను పోలీస్ శాఖకు అందించారు. తన ఉద్యోగ ప్రస్థానంలో ఎన్నో అవార్డులు రివార్డులు పొంది ఉన్నత అధికారుల ప్రశంసలు అందుకున్నారు. హెడ్ కానిస్టేబుల్ గా రైల్వే శాఖలో 10 సంవత్సరాలు పనిచేసిన అనుభవం సదానందం కు ఉన్నది. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ, పోలీసు శాఖలో ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో పోలీస్ గా ఉద్యోగం లో చేరి ఇప్పటివరకు ఉన్నతాధికారుల ఆదేశాలను పాటిస్తూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేశానని తెలిపారు. ఏఎస్ఐగా ప్రమోషన్ వచ్చినందుకు సంతోషంగా ఉందని ఈ ప్రమోషన్ తో నాపై మరింత బాధ్యత పెరిగిందని అధికారుల ఆదేశాలను పాటిస్తూ అంకితభావంతో తన ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తిస్తానని ఆయన పేర్కొన్నారు. ఏ ఎస్ ఐ గా ప్రమోషన్ పొందిన సదానందం ను హుజరాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి, జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి అభినందించారు.

# ఆర్జీవన్ జిఎం ఆఫీస్ ఎదుట టీబీజీకేఎస్ ధర్నా



**గోదావరిఖని , ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):**
సింగరేణి వ్యాప్తంగా ఉన్న అపరిస్కృత సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీబీజీకేఎస్ ఆందోళనకు దిగింది. శుక్రవారం సింగరేణి ఆర్ జీవన్ జీఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలోని కొత్త బొగ్గు గనులను సింగరేణికే కేటాయించాలని,ఉపయోగకరమైన విద్య,అధునాతన వైద్యం,రక్షిత మంచినీటి సరఫరా అందించాలని,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల ప్రభుత్వ రంగ సంస్థల ఉనికికే పెను ప్రమాదం ఏర్పడిందన్నారు.సంస్థలో పర్మినెంట్ ఉద్యోగుల సంఖ్య రోజురోజుకు తగ్గిపోతుందని,కాంట్రాక్టు కార్మికుల సంఖ్య పెరిగిపోతుందని,ఇది ప్రజల జీవన విధానంలో అనేక ఒడుదిడుగులను సృష్టిస్తుందని వాపోయారు.సింగరేణి కార్మికులు తమ భద్రత,సంస్థనియమ,నిబంధనలు పాటిస్తూ యాజమాన్యం నిర్దేశించిన లక్ష్యాలను సాధిస్తున్నారని,రూ.వేల కోట్ల లాభాలను సంపాదించి దేశ ప్రగతికి దోహదపడుతున్నారని గుర్తు చేశారు.సింగరేణి సంస్థ ఉనికికే పెను ప్రమాదంగా మారిన బొగ్గు గనుల వేలం పాటలో పాల్గొనవద్దని,సింగరేణిలో అమలవుతున్న మెడికల్ రిఫరల్ విధానాన్ని సమీక్షించాలని,కార్మికులకు అన్ని కార్పొరేట్ ఆసుపత్రులలో చెల్లుబాటు అయ్యే విధంగా హెల్త్ కార్డు ఇవ్వాలని,రామగుండం,బెల్లంపల్లి,కొత్తగూడెం రీజియన్ లోని కార్మిక కుటుంబాల అవసరాలకు తగినట్టు రక్షిత మంచినీటిని సరఫరా చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకు బొగ్గు కొనుగోలు,థర్మల్ విద్యుత్తు వినియోగించుకోవడం,సోలార్ విద్యుత్తు వాడుకోవడం ద్వారా చెల్లించవలసిన బకాయిల వివరాలను తెలుపాలని,బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మాదాసు రామ్మూర్తి,నూనె కొమరయ్య,పర్లపల్లి రవి,వడ్డేపల్లి శంకర్,చెరుకు ప్రభాకర్ రెడ్డి,పింగిల్ సంపత్ రెడ్డి,ఎల్.వెంకటేష్,చెల్పూరి సతీష్,మొదుంపల్లి రాజేషం,ఐ.సత్యం,బేతి చంద్ర య్య,పాషం శ్రీనివాస్ రెడ్డి,చెల్కలపల్లి శ్రీనివాస్,యూ.రమేష్,దూట శేషగిరి,వాసర్ల జోసెఫ్,జనగామ మల్లేష్,ఉప్పులేటి తిరుపతి,మీస రాజు,దాసరి మల్లేష్,బొగ్గుల సాయి,పాల్గొన్నారు.

# మలేరియాపై అవగాహన ర్యాలి

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి అన్న ప్రసన్నకుమారి


**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), ఏప్రియల్ 25:** ప్రపంచ మలేరియా దినోత్సవ సందర్భంగా మలేరియా పై జిల్లా కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి అన్న ప్రసన్నకుమారి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ జిల్లా ఆసుపత్రి



నుండి అయ్యప్ప టెంపుల్ కూడలిలో మానవహారం నిర్వహించి మలేరియా రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి నినాదాలు చేయడం జరిగినది. ఈ సంధర్బంగా డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ 2030 వరకు మలేరియాను నిర్మూలించాలని ప్రభుత్వం లక్ష్యం, కావున వివిధ ప్రభుత్వ శాఖలను , ప్రజలను భాగసౌమ్యం చేస్తూ వివిధ కార్యాక్రమముల ద్వారా ప్రజలలో మలేరియా వ్యాధిని ఆరికట్టుటకు, దోమల నిర్మూలనకు అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమమును ముందుకు తీసుకేళ్తున్నామని అన్నారు. ఆరోగ్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, గ్రామ పంచాయితి సిబ్బంది సమిష్టిగా ప్రజలు ప్రతి మంగళవారం శుక్రవారం రోజులలో డ్రైడే పాటించునట్లు చేయాలి అని అన్నారు. దోమలు గుడ్లు పెట్టకుండ ఇంటి పరిసరాలలో నీరు నిల్వకుండా చూడాలని, నీటి పాత్రలు, ట్యాంక్ లను మూసి వుంచాలి అని అన్నారు. వ్యక్తిగతంగా కూడా దోమలు కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పగిలిన డ్రమ్ములు, కొబ్బరి చిప్పలు, సీసాలు, కూలర్లలలో నీరు నిల్వ వున్న దోమలు గ్రుడ్లు పెట్టును. కావున వాటిని తోలగించాలని అన్నారు. చలితో కూడిన జ్వరము వచ్చిన యెడల దగ్గరలోనున్న ప్రభుత్వ ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సబ్ సెంటర్ లలో రక్త పరీక్ష చేయించుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమములో డాక్టర్ బి. శ్రీరాములు, ప్రోగ్రాం అధికారి, డాక్టర్ వి. వాణిశ్రీ, ప్రోగ్రాం అధికారి, డాక్టర్ కె.వి. సుధాకర్ రెడ్డి, ప్రోగ్రాం అధికారి, డాక్టర్ బి. కిరణ్ కుమార్, ప్రోగ్రాం అధికారి, కె. ఉమామహేశ్వర్, సి.హెచ్.ఒ., కె. రమేష్, డి.పి.ఎమ్.ఒ., టి. రాజేశం, యం.పి.హెచ్.ఇ.ఒ., పి. రవీందర్, బి. అంజయ్య, సబ్ యూనిట్ అధికారులు, సి.హెచ్. శ్రీనివాస్, ఆరోగ్య పర్యవేక్షకులు, రాఘవాపూర్, రాగినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆరోగ్య పర్యవేక్షకులు, యం.పి.హెచ్.ఎ (ఫిమేల్), (మేల్), ఆశ కార్యకర్తలు పాల్గోన్నారు.

# వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

**జమ్మికుంట, ఏప్రిల్25( ప్రజాజ్యోతి ):**జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని హాజరు రికార్డులను, ఫార్మసీ స్టోర్ లోని మందుల నిల్వలను,



కుక్క కాటు మందులను పరిశీలించారు. లేబరేటరీ, ఎన్సీడీ క్లినిక్ లను సందర్శించి రక్తపోటు, డయాబెటిస్ రోగులకు సంబంధించిన వివరాలు తెలుసుకొని ప్రతి నెల వారికి మందుల పంపిణీ రికార్డు పరిశీలించారు.. రోగులను వారికి అందుతున్న వైద్య సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. లేబర్ రూమ్ ని సందర్శించి మొదటి కానుపు లన్నీ గవర్నమెంట్ నార్మల్ డెలివరీల కొరకు ప్రోత్సహించి సిజేరియన్ డెలివరీల పర్సంటేజీ తగ్గించాలన్నారు. అందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని నార్మల్ డెలివరీలను పెంచాలన్నారు. అదేవిధంగా అవుట్ రీచ్ కేంద్రాలలో ఆరోగ్య మహిళా హెల్త్ క్యాంపులు నిర్వహించి మహిళలందరికీ ఆరోగ్య మహిళా కార్యక్రమంలో మహిళలందరికీ స్క్రీనింగ్ పూర్తి చేయాలన్నారు. ఈ తనిఖీలో వావిలాల వైద్యాధికారి డాక్టర్ రాజేష్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు అరెస్ట్

## పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం




**కరీంనగర్ క్రైం,ఏప్రిల్ 25,ప్రజాజ్యోతిః** వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు,శుక్రవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోలీస్ కమిషనర్ వివరాలు వెల్లడించారు,వరంగల్ జిల్లా నర్సంపేట మండలం అశోక్ నగర్ కి చెందిన సూర రవి (35),ఈ నెల 13న రాత్రి సప్తగిరి కాలనీలో ఒక ఇంటిలో చొరబడి నగదు,బంగారు ఆభరణాలు దొంగిలించాడు.వాటిని విజయవాడలో అమ్మేసి జల్సాలు చేశాడు. డబ్బులు అయిపోవడంతో కరీంనగర్‌లోని తన బావ ఇంట్లో దాచిన బంగారాన్ని అమ్మేందుకు మళ్లీ కరీంనగర్ వచ్చాడు.శుక్రవారం పద్మనగర్ చౌరస్తా వద్ద అనుమానాస్పదంగా తిరుగుతుండగా టూ టౌన్ పోలీసులు అతడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.అతడి వద్ద నుంచి రెండు బంగారు బిస్కెట్లు,కత్తిరించిన బంగారు కడ్డీలు స్వాధీనం చేసుకున్నామని వీటి మొత్తం బరువు సుమారు 105 గ్రాములు ఉంటుందని సీపీ తెలిపారు.నిందితుడిపై గతంలో కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదైనట్లు తెలిపారు, **వన్ టౌన్ పరిధిలో మరొక్కరుః**కరీంనగర్ బస్టాండ్‌లో ప్రయాణికుల లగేజీ బ్యాగుల నుండి చోరీలు చేస్తున్న చిగురుమామిడి మండలం నవాబ్ పేట గ్రామానికి చెందిన కంది సంపత్ రెడ్డి (47),అనే వ్యక్తిని వన్ టౌన్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ నిందితుడి వద్ద నుండి 150 గ్రాముల బంగారు ఆభరణాలు 10 లక్షల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.విచారణలో నిందితుడు బస్టాండ్‌లో రద్దీగా ఉన్న బస్సుల్లో ప్రయాణిస్తూ,లగేజ్ స్టాండ్‌పై ఉన్న ప్రయాణికుల బ్యాగుల నుండి బంగారు నగలు నగదును దొంగిలిస్తున్నట్లు అంగీకరించాడని తెలిపారు,నిందితుడు గతంలో కూడా కరీంనగర్,అఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్లలో అరెస్ట్ అయి జైలుకు వెళ్ళి వచ్చాడని సీపీ తెలిపారు.సంపత్ రెడ్డి ఫిబ్రవరి 24న కరీంనగర్ బస్టాండ్‌లో ఒక మహిళా బ్యాగ్ నుండి 47 గ్రాముల బంగారం,ఏప్రిల్ 8న గోదావరిఖని నుండి సికింద్రాబాద్ వెళ్లే బస్సులో ఒక వృద్ధుడి బ్యాగ్ నుండి 13 లక్షల రూపాయలు, ఫిబ్రవరి 14న హైదరాబాద్ వెళ్లే బస్సులో ఒక మహిళా బ్యాగ్ నుండి 16.5 తులాల బంగారు ఆభరణాలు దొంగిలించినట్లు ఒప్పుకున్నాడని. దొంగిలించిన సొత్తును దాచి ఉంచడానికి ప్రయత్నిస్తుండగా అతన్ని పట్టుకున్నట్లు వెల్లడించారు.పోలీసులు నిందితుడి నుండి స్వాధీనం చేసుకున్న నగదు ఆభరణాలను సీజ్ చేసి, అతన్ని కోర్టులో హాజరు పరచనున్నామని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీస్ కమీషనర్ తెలిపారు.నిందితుడిని పట్టుకొనుటలో కృషి చేసిన ఎస్సై ఏ తిరుపతి,హెడ్ కానిస్టేబుల్ సురేంద్రపాల్ సింగ్,పోలీస్ కానిస్టేబుళ్లు జి,సాయి దీప్,అవినాష్,మల్లయ్య,సాయికిరణ్ లను పోలీసు కమీషనర్ ప్రత్యేకంగా అభినందించారు.



# అగ్ని ప్రమాదంలో 50వేల విలువ చేసే పంట దగ్ధం

## - కంటతడి పెట్టిన కౌలు రైతు రమేష్ కుటుంబ సభ్యులు- బాధిత రైతును ప్రభుత్వం ఆదుకోవాలి

**చిగురుమామిడి ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన అగ్ని ప్రమాదంలో దాదాపు 50వేల రూపాయల విలువచేసే వరి పంట దగ్ధమైనట్లు బాధిత కౌలురైతు పోతుల రమేష్ కుటుంబ సభ్యులు రోదిస్తూ తెలిపారు.ఈ సందర్భంగా రైతు రమేష్ మాట్లాడుతూ బొమ్మనపల్లి



గ్రామానికి చెందిన సుకోషి రాజయ్య,రవీందర్ లకు చెందిన రెండున్నర ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని అప్పులు చేసి పంట సాగు చేశానని చెప్పారు.రాత్రనక పగలనక కష్టపడి సాగునీటిని పొదుపు చేస్తూ పంటను పండించానని,పంట కోసేందుకు హార్వెస్టర్ తో వెళ్ళగా అగ్నిప్రమాదానికి గురై పంట కాలిపోయిందని గుండెలు విలిసేలా రైతు రోదించారు.కోసేందుకు సిద్ధంగా ఉన్న 20గుంటల సీడ్ వరి,కోసి పక్కన పెట్టిన వరి కాలిపోయిందని తీవ్ర కన్నీరు మున్నీరుగా విలపించారు.అగ్ని ప్రమాదం జరిగిన సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు కానుగంటి సత్యనారాయణ రెడ్డి,బద్దిపడగ మల్లి కార్జున్ రెడ్డి,సుకోషి సమ్మయ్యులు మండుటెండలో అక్కడికి వెళ్లి బాధిత రైతు కుటుంబ సభ్యులను ఓదార్చారు.మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లి బాధిత రైతు రమేష్ ను ఆదుకునేలా తమ వంతు కృషి చేస్తామని చెప్పారు.మండల ఆర్ ఐ అరుణ్ కుమార్,వ్యవసాయ విస్తరణ అధికారి అఖిల బాధిత రైతు పొలం వద్దకు వెళ్లి కాలిపోయిన పంటను పరిశీలించి రైతుకు భరోసా కల్పించారు.అగ్ని ప్రమాదానికి గల కారణాలను పూర్తిస్థాయిలో విచారణ చేసి పేదకౌలు రైతుకు న్యాయం చేయాలని తోటి రైతులు కోరుతున్నారు. ఇలాంటి ఘటనలు మరల పునరావృత్తం కాకుండా బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బొమ్మనపల్లి,రేకొండ గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రశాంతంగా ఓపెన్ స్కూల్ పరీక్షలు

## - జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) , ఏప్రిల్- 25:** జిల్లాలో తెలంగాణ ఓపెన్ స్కూల్ ఎస్.ఎస్.సి %ఁ% ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఏప్రిల్ 20 నుంచి ఏప్రిల్ 26 వరకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12:00 %ఁ% మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు రెండు సెషన్స్ లలో ఓపెన్ స్కూల్ ఎస్.ఎస్.సి %ఁ% ఇంటర్ పరీక్షలు జరుగుతున్నాయని , ఎస్.ఎస్.సి కు 1 పరీక్షా కేంద్రం, ఇంటర్మీడియట్ కు 3 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 4 సెంటర్లను సందర్శించారని తెలిపారు. 10వ తరగతి పరీక్షకు 2 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా ఒక్క విద్యార్థి హాజరయ్యారని, ఇంటర్ పరీక్షకు 496 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా 444 మంది విద్యార్థులు హాజరయ్యారని పరీక్షలు సజావుగా జరిగాయని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, మాల్ ప్రాక్టీస్ జరగలేదని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.


# సింగరేణి మనుగడకు కార్మికులే ఆధారస్తంభాలు

**- ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్**



**రామగిరి, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి) :** సింగరేణి సంస్థ మనుగడకు కార్మికులే నైతికంగా, శారీరకంగా వెన్నెముకగా నిలుస్తున్నారని, వారి హక్కుల పరిరక్షణకు ఐఎన్టీయూసీ ఎల్లప్పుడూ పోరాటం చేస్తుందని ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ స్పష్టం చేశారు. ఆర్జీ-3 వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఓసీ-2 గేట్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జనక్ ప్రసాద్, వచ్చే ఏడాది లోపు సింగరేణి కార్మికుల ఇళ్ల కలను నెరవేర్చడంతో పాటు, ఆదాయపు పన్నును మాఫీ చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే, సింగరేణిలో పనిచేస్తున్న 25 వేల కాంట్రాక్టు కార్మికులకు బోనస్ రూపంలో రూ.5000 లాభాల వాటా కల్పించడాన్ని బోగస్ అని తక్కువచేసే ప్రయత్నాలు దుర్మార్గమని, ఇటువంటి వ్యాఖ్యలు చేసిన కవిత సిగ్గుపడాలని వ్యాఖ్యానించారు. గతంలో మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీలో కాంట్రాక్టు కార్మికులే లేరని చెప్పిన విషయాన్ని గుర్తు చేస్తూ, ఇప్పుడు బోనస్ పై విమర్శలు చేయడం దౌర్భాగ్యమన్నారు. సింగరేణి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతున్న తరుణంలో, సంస్థకు నూతన శక్తిని అందించేందుకు మెటల్ మైనింగ్, సౌర విద్యుత్, విండ్ ఎనర్జీ వంటి కొత్త రంగాల్లో ప్రవేశించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కేంద్రం నిర్వహించే బొగ్గు గనుల వేలంలో పాల్గొనాలన్న విజ్ఞప్తిని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ముందు ఉంచినట్లు తెలిపారు. సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం తాము నిరంతరం కృషి చేస్తున్నామని, డంపర్ ఆపరేటర్ల డీ టు సీ ప్రమోషన్లు, మెడికల్ బోర్డు సమస్యలు, మారుపేర్ల మార్పు, వంటి పలు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టిని ఆకర్షిస్తున్నామని తెలియజేశారు. ఈ సమావేశంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహ రెడ్డి, జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్, జిల్లా అధ్యక్షులు దాస్, కార్మిక నేతలు గడ్డం తిరుపతి, ఉయ్యాల కుమారస్వామి, రామారావు, పిట్ కార్యదర్శి మనోహర్ తదితరులు పాల్గొన్నారు. మహిళా విభాగ నాయకురాళ్లు తిలక్ ప్రియ, చందన, ప్రత్యూష, వసుంధరతో పాటు కాంట్రాక్టు కార్మికుల ప్రతినిధులు ఉడుత శంకర్, కిరణ్ రెడ్డి, రాజేందర్ లు కూడా సమావేశంలో పాల్గొన్నారు.

## జై బాపు- జై భీమ్ -జై సంవిధాన్ పాదయాత్రలో పాల్గొన్న విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్




**ధర్మపురి,ఏప్రిల్ 25, (ప్రజాజ్యోతి):** జై బాపు- జై భీమ్ -జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో భాగంగా శుక్రవారం రోజున జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం ధమ్మన్నపేట నుండి రాజారాం వరకు నిర్వహించిన పాదయాత్రలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం పార్లమెంట్లో కేంద్ర మంత్రి గా వ్యవహరిస్తున్న అమీషా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పైన చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని,వారిని వెంటనే మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని,ఒక బాధ్యత గల మంత్రి పదవిలో ఉంటూ ఈ విధంగా అంబేద్కర్ పైన అనుచిత వ్యాఖ్యలను చేయడాన్ని ప్రతి గ్రామ గ్రామాన తెలిపే విధంగా జై బాపు,జై భీం,జై సంవిధాన్ అనే నినాదంతో పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందనీ, తాను ఒక ఎమ్మెల్యేగా,విప్ గా హొదాలో కొనసాగుతున్న అంటే దానికి అంబేద్కర్ పెట్టిన బిక్ష అని,భారత రాజ్యంగాన్నీ రక్షించాలని,అంబేద్కర్ కల్పించిన హక్కులను కాపాడాలనే ఉద్దేశ్యంతో జై బాపు జై భీమ్ జై సంవిదాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ చేపట్టడం జరిగిందని,కాంగ్రెస్ పార్టీలో కుల,మత భేదం లేకుండా ఎలాంటి వర్గాలు లేకుండా పార్టీని ముందుకు నడిపించడం,జాతిపిత మహాత్మాగాంధీ గొప్పతనం, రాజ్యాంగం ఆవశ్యకతలను ప్రజలకు వివరించండమే ముఖ్య లక్ష్యం అని అన్నారు.రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచాలని ఈసందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ సారస్వత పరిషత్తు హైదరాబాద్ వారి ఆద్వర్యం లో జగిత్యాల జిల్లా సమగ్ర స్వరూపం గ్రంథా అవిషకరణ



**జగిత్యాల టౌన్,ఏప్రిల్25,ప్రజాజ్యోతి:** జగిత్యాల జిల్లా సమగ్ర స్వరూపం గ్రంథావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని గ్రంథ ఆవిష్కరణ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అంతకుముందు పహల్గాం ఉగ్ర మూకల చేతిలో మరణించిన వారికి సంఘీభావంగా మౌనం వహించి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో డి ఈ ఓ రాము,సారస్వత పరిషత్తు ప్రధాన కార్యదర్శి జె.చెన్నయ్య,మాజీ మున్సిపల్ చైర్మన్ లు అడువాల జ్యోతి లక్ష్మణ్ గిరినాగభూషణం,మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ చుక్క నవీన్,సి పి డి సి కార్యదర్శిడా.శ్రీలత ,ప్రిన్సిపాల్ రామకృష్ణ,మాజీ లైబ్రరీ డైరెక్టర్ చేట్పల్లి సుధాకర్ మాజీ కౌన్సిలర్ తోట మల్లికార్జున్ నాయకులు ఓద్ది రామ్మోహన్ రావు,కత్రోజ్ గిరి,ములసపు మహేష్, చిట్ల మనోహర్,రవిశంకర్, శశి,ఏనుగుల రాజు, బాబీ,క్రాంతి, మార విజయలక్ష్మి, రహీం,అధ్యాపకులు,విద్యార్థులు,తెలుగు భాషా సాహిత్య రచయితలు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీ



**జమ్మికుంట, ఏప్రిల్25( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలలో వైద్య సిబ్బంది ప్రపంచ మలేరియా దినోత్సవం ర్యాలీ నిర్వహించడం నిర్వహించారు. ఈ సందర్భంగా వావిలాల గ్రామంలో నిర్వహించిన ర్యాలీలో వైద్యాధికారి డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ ప్రపంచ మలేరియాదినోత్సవం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 25 వ తేదీన నిర్వహిస్తారని మలేరియా వ్యాధి నిర్మూలన, ప్రజలలో ఈ వ్యాధి పట్ల అవగాహన కల్పించడం ప్రపంచ మలేరియా దినోత్సవం ముఖ్య ఉద్దేశంఅన్నారు..2008నుంచిప్రతిసంవత్సరంఏప్రిల్25వతేదీనప్రపంచవ ంలేరియాదినోత్సవాన్నిప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నారు.మలేరియా వ్యాప్తి సాధారణంగా దోమకాటు వలన జరుగుతుంది.అయితే అన్ని దోమలూ మలేరియాను వ్యాప్తి చేయవు. కేవలం అనోఫిలస్ అనే జాతిలోని ఆడ దోమల వల్ల మాత్రమే మనుషులకు వ్యాధి సోకుతుంది.ఇతర మార్గాల ద్వారా కూడా ఈ వ్యాధి సోకవచ్చు. గర్భంలో ఉన్న శిశువుకు తల్లి నుండి వ్యాధి రావచ్చు. వ్యాధిగ్రస్తుని రక్తం ఎక్కించడం వలన, లేదా వ్యాధిగ్రస్తునికి వాడిన సిరంజిని వాడడం వలన కూడా ఈ వ్యాధి వ్యాపిస్తుంది అని అన్నారు.ఈ ర్యాలీలో అన్ని ఆరోగ్య ఉప కేంద్రాల వైద్యులు డాక్టర్ చందన, డాక్టర్ హిమబిందు, డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ సంధ్య, డాక్టర్ ఫర్హానుద్దీన్, డాక్టర్ కార్తీక్, డాక్టర్ విజయ్ , సూపర్వైజర్స్ రత్నకుమారి, అరుణ, కుసుమ కుమారి, సదానందం,హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఆరోగ్యశాఖ సిబ్బంది ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మాజీ ఎంపీపీ

**-గోపగోని సారయ్య గౌడ్**



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 25:** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట్ గ్రామంలో గల వరి కొనుగోలు కేంద్రాన్ని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ శుక్రవారం రోజున ప్రారంభించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి సింగిల్విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వీణ సదయ్య ఎంపిటీసీల పురం మాజీ మండల అధ్యక్షుడు పోచాల సదానందం గౌడ్ వైస్ చైర్మన్ రాజమల్లు డైరెక్టర్లు రవి రామచంద్రం కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సభ స్థలాన్ని సందర్శించిన బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు బృందం





**కొనరావుపేట:ఏప్రిల్.25(ప్రజాజ్యోతి):** ఈనెల 27వ తేదీన జరిగే వరంగల్ ఎల్లతుర్తి లో కెసిఆర్ అధ్యక్షతన జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ స్థలాన్ని ఈరోజు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు నియోజకవర్గంలోని మండలాల ముఖ్య నాయకులతో కలిసి సందర్శించారు ఈ సందర్భంగా నియోజకవర్గము నుండి వచ్చే పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు చేసిన ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు అతని వెంట నియోజకవర్గంలోని మండలాల అధ్యక్షులు మల్యాల దేవయ్య సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి ప్యాక్స్ చైర్మన్లు రామ్మోహన్ రావు బండ నరసయ్య మాజీ సర్పంచులు వంశీ రావు కేంద గంగాధర్ సీనియర్ నాయకులు రాఘవరెడ్డి వేములవాడ మాజీ కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ను అడుగడుగునా అవమానించి, ఆయన ఆశయాలను తుంగలో తొక్కిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది

**టీచర్స్ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య**

**అంబేద్కర్ పట్ల మొసలి కన్నీరు కార్చే పార్టీ కాంగ్రెస్ పార్టీ.**

**మాజీ మంత్రివర్యులు విజయరామారావు**

**అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చే దిశగా ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ.బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**



**వరంగల్ తూర్పు ఏప్రిల్ 25 ప్రజాజ్యోతిః** భారతరత్న డా.బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాల్లో భాగంగా వరంగల్ జిల్లా బిజెపి ఆధ్వర్యంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బన్న ప్రభాకర్ అధ్యక్షతన సుస్మిత గార్డెన్స్ లో నిర్వహించిన జిల్లా స్థాయి సదస్సు (సెమినార్) లో ముఖ్య అతిథిలుగా ఎమ్మెల్సీ శ్రీ మల్కా కొమరయ్య, మాజీ మంత్రివర్యులు శ్రీ గుండె విజయ రామారావు, బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్ హాజరైనారు.అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చే దిశగా ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. అంబేద్కర్ కలలు కన్న సమానత్వంతో కూడిన అభివృద్ధి దిశగా నరేంద్ర మోదీ అనునిత్యం పని చేస్తున్నారని, భారతదేశానికి రాజ్యాంగం అందించినవారు బాబా సాహెబ్ అంబేద్కర్. సమాజంలో సమన్యాయం ఉండాలి సమాన హక్కులు సర్వ సమాజానికి చెందాలి ఆలోచనతో రాజ్యాంగాన్ని రాయడం జరిగినది. ఇప్పుడు కూడా అగ్రవర్ణాల పెద్దరికంలో సమాజం మొలుగుతున్నది.ప్రతి వర్గానికి ప్రతి వ్యక్తికి సమాన హక్కులు వచ్చేవరకు పోరాడడమే అంబేద్కర్ ఆశయం అంబేద్కర్ అంటే జయంతికి వర్ధంతికి దండలు వేయడం కాదు ప్రతిరోజు అంబేద్కర్ ఆశయాల కోసం పోరాటం చేయాలి.., అంబేద్కర్ ఆశయాల కోసం నిరంతరం పోరాడాలి అని పిలుపు ఇవ్వడం జరిగినదని అన్నారు. అంబేద్కర్ ని అడుగడుగునా అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. అంబేద్కర్ అంత్యక్రియలు ఢిల్లీలో జరగనివ్వకుండా ముంబైకి వారి పార్థివదేహాన్ని తరలించి, ఆ తరలింపుకయ్యే విమాన ఛార్జీల బిల్లులు చెల్లించాలని అంబేద్కర్ సతీమణి కి బిల్లులు పంపిన నీచాతినీచమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీది.శ్యామా ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆలోచనా విధానాన్ని బలపరిచిన అంబేద్కర్ కు, ఆయన ఆలోచనలకు గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రభుత్వం తగిన గౌరవం ఇస్తోంది. భావితరాలకు అంబేద్కర్ చరిత్ర తెలిసేలా పంచ తీర్థాలను ఏర్పాటు చేయడంతో పాటు, దళితుడైన రామ్ నాథ్ కోవింద్ ను, ఆదివాసీ బిడ్డ ద్రౌపది ముర్ము ను రాష్ట్రపతి చేసింది. అణగారిన వర్గాల్లో వెలుగులు నింపిన అంబేద్కర్ కు భారతరత్న కోసం బిజెపి కృషి చేసింది. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా 12 మంది దళితులకు, 27 మంది ఓబీసీలకు, 8 మంది మహిళలకు మోదీ ప్రభుత్వం తమ కేబినెట్ లో చోటు కల్పించింది. అంబేద్కర్ కలలను సాకారం చేస్తూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు మోదీ ప్రభుత్వం అభివృద్ధిని పరిచయం చేసింది. అంబేద్కర్ కలలు కన్న సమానత్వంతో కూడిన అభివృద్ధి దిశగా నరేంద్ర మోదీ అనునిత్యం పని చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా ఇన్చార్జి రామిండ్ల బాబురావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం మహేందర్, బిజెపి సీనియర్ నాయకులు జన్ను ఆరోగ్యం, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మాదాసు రాజు, టి అంబేద్కర్, వర్ధన్నపేట వార్డు కౌన్సిలర్ కొండేటి అనిత, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, వన్నాల వెంకటరమణ, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మరియు బిజెపి జిల్లా పదాధికారులు, మోర్చా పదాధికారులు, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ ప్రాంత చట్టాలు పటిష్టంగా అమలు చేయాలి

**- ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్**



**వెంకటాపురం,ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి) :** ములుగుజిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో శుక్రవారం ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు తుర్స కృష్ణబాబు అధ్యక్షన షెడ్యూల్ ప్రాంత చట్టాల అమలుకై మే 5న ములుగు జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ..ఐదవ షెడ్యూల్డ్ భూభాగంలో ఆదివాసుల షెడ్యూల్డ్ ప్రాంత చట్టాలు,రక్షణపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసులపై కుట్టిల కుతంత్రాలు చేస్తూ ఆదివాసుల జీవన విధానాన్ని సంస్కృతి సాంప్రదాయాలను విచ్ఛిన్నం చేస్తూ ఆదివాసుల చట్టాలు నిర్వీర్యం చేస్తూ ఆదివాసుల జీవన మరణ పోరాటంలోకి నెట్టివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతలలో 1/70 చట్టానికి విరుద్ధంగా ప్రభుత్వ భూములుమరికాల(జెడ్), అంకన్నగూడెం(జెడ్), వాడగూడెం(జడ్)వీరభద్రారం(జడ్), వెంకటాపురం(జడ్)లలో వలస గిరిజనేతరులు భూములను ఆక్రమించి అక్రమ పట్టాలను పొందారని,సమగ్ర విచారణ జరిపి రద్దు చేయాలని ప్రభుత్వ అధికారులను హెచ్చరించారు.ఆదివాసుల స్వయంపాలన సాధికారత సాధించేందుకు రూపొందించిన రాష్ట్ర షెడ్యూల్డ్ ప్రాంత పంచాయతీల విస్తీరణ చట్టం(పెసా)అమలుకు నోచుకోవడం లేదని అన్నారు.ఆదివాసి ప్రాంతాలలో పంచాయతీ రాజ్ సంస్థల మౌలిక స్వరూపం వాటి అధికారాలు సూచించవలసిందిగా కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ దిలీప్ సింగ్ భూరియా అధ్యక్షతన కమిటీని నియమించిందని అన్నారు.షెడ్యూల్డ్ ప్రాంతలలో గ్రామసభలకు విస్తృత అధికారాలు సిఫార్సు చేస్తూ భూరియా కమీటి 1995లో కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించిందని తెలిపారు.పీసా నిబంధనలు పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని, షెడ్యూల్ ప్రాంత చట్టాలను ప్రతిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల అధ్యక్షులు తుర్స కృష్ణ బాబు,ఉపాధ్యక్షులు తాటి రాంబాబు,సోడి గోపి,కేక్కెం తేజ,సూరిటి నవదిప్,మిడియం అర్జున్,బొగ్గుల రాంబాబు, బొగ్గుల రాజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుతూ ముస్లింల ప్రత్యేక ప్రార్థన



**రాయపర్తి ,ఏప్రిల్ 25, ప్రజా జ్యోతి.ః**వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని ఆలంగిరి మజీద్ లో శుక్రవారం జుమ్మా నమాజ్ అనంతరం పహల్గాం ఉగ్ర వాదుల దాడిలో చనిపోయిన భారతీయుల అందరి కోసం ముస్లింలు ప్రత్యేక ప్రార్థన చేసి వారి ఆత్మలకు శాంతి చేకూర్చాలని వారి అందరికీ స్వర్గాన్ని ప్రసాదించాలని ఆ అల్లాను వేడుకోవడం జరిగినది. అలాగే ఎవరైతే చనిపోయినారో వారి అందరిని ప్రభుత్వం ఆదుకోవాలి అని కోరడం కూడా జరిగినది. ఉగ్రదాడికి పాల్పడిన వారిని ప్రభుత్వం గుర్తించి వారిపై తగు కఠిన చర్య లు తీసుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ ఎండి నయీమ్, ఎండి రఫీ, ఎండి గౌస్ పాషా, ఎండి ఉస్మాన్, రియాజ్, రాయపర్తి మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులు సేవకు మారుపేరు

**- ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే రాం చంద్రునాయక్**

**- జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం**



**మరిపెడ,ఏప్రిల్25,(ప్రజాజ్యోతి)ః** ఆర్యవైశ్యులు అంటే సేవకు మారుపేరుఐక్యతకు పెట్టింది పేరని,వివాదాలకు దూరంగా ఉంటూనే,సమాజా నిర్మాణంలో భాద్యతయుతమైన పౌరులుగా ఉంటారని,కష్టపడి పనిచేసి అభివృద్ధి చెంది ఇతరులకు ఉపాధి కల్పిస్తూనే సమాజ సేవలో ముందు ఉంటారని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్రాంచంద్రునాయక్ అన్నారు.శుక్రవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో భార్గవి ఫంక్షన్ హాల్ లో ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహబూబాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ,ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి వంగేటి అశోక్ కుమార్,మాజీ హాక చైర్మన్ మచ్చ శ్రీనివాస్ లతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని,ఇప్పటికే అనేక హామీలను ప్రభుత్వం నెరవేర్చిందని అన్నారు.స్థానిక ఆర్యవైశ్యులు ఆర్యవైశ్య భవన నిర్మాణానికి సహకరించాలని కోరగా సహకరిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన అధ్యక్షులు తల్లాడ వెంకట రామారావు,ప్రధాన కార్యదర్శి వేమిశెట్టి కిషోర్ కుమార్,కోశాధికారి సామ రామ్మూర్తి,ఆర్గనైజింగ్ సెక్రటరీ కూరెల్లి సతీష్ కుమార్,ఉపాధ్యక్షులు, కార్యదర్శులు,కార్యవర్గ సభ్యులు,ముఖ్య సలహాదారులు,రీజియన్ అండ్ జోన్ చైర్మన్లు,అనుబంధ కమిటీలు యువజన విభాగం,వాసవి సేవాదళ్ సభ్యుల చేత ప్రమాణస్వీకారం చేయించారు.మరిపెడ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తీపిరిశెట్టి గోవర్ధన్ రావు,ప్రధాన కార్యదర్శి తల్లాడ సురేష్,కోశాధికారి బుద్ధ శ్రీనివాస్,ఆర్గనైజింగ్ సెక్రటరీ సోమశ్రీనివాస్,ఉపాధ్యక్షులు,సహాయ కార్యదర్శులు,ఇతర కమిటీ మెంబర్లు,మరిపెడ ఆర్యవైశ్య యువజన సంఘం,మరిపెడ ఆర్యవైశ్య మహిళా సంఘం,మరిపెడ పట్టణ ఆర్యవైశ్య సంఘం,పట్టణ యువజన సంఘం సభ్యులచేత ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు మచ్చ వెంకటనరసయ్య,తీపిరిశెట్టి శ్రీనివాస్,ఉప్పల నాగేశ్వరరావు,కందిబండ ప్రసాదు,కార్లపాటి మధు,తల్లాడ మధు,కాంత రావు,ఓబిలి శెట్టి వేణు,పులి శ్రీనివాస్,పువ్వాడ హరి ప్రసాద్,చకిలీల పురుషోత్తం,గుడిపాటి వరప్రసాద్, కిరణ్,అన్ని మండలాల ఆర్యవైశ్య ప్రముఖులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెన్షన్



మరిపెడ,ఏప్రిల్25(ప్రజాజ్యోతి):మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామానికి చెందిన ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ ఐనాల మైసయ్య సస్పెన్షన్ అయినట్లు మరిపెడ ఎంపీడీవో విజయ శుక్రవారం తెలిపారు.ఎల్లంపేట ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు జరిగినట్లు వచ్చిన ఆరోపణ నేపథ్యంలో ఇటీవల గ్రామంలో విచారణ చేపట్టినట్లు తెలిపారు.ఇట్టి నివేదికను డీఆర్డీవో మధుసూదనరాజ్ కు సమర్పించగా ఫీల్డ్ అసిస్టెంట్ను విధుల నుంచి తొలగించినట్లు తెలిపారని ఎంపీడీవో పేర్కొన్నారు.

## సకాలంలో ధాన్యం కొనుగోలు జరపాలి

**- డీఆర్డీవో మధుసూదనరాజ్**

**- పలు కొనుగోలు కేంద్రాల ఆకస్మిక తనిఖీ**



మరిపెడ,ఏప్రిల్25(ప్రజాజ్యోతి):రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా సకాలంలో ధాన్యం కొనుగోలు జరపాలని డీఆర్డీవో మధుసూదనరాజ్ అన్నారు.శుక్రవారం మరిపెడ మండలం వీరారం, పురుషోత్తమాయగూడెం ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీఆర్డీవో మధుసూదనరాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాలలోని రికార్డులను పరిశీలించారు.అక్కడ ఆరబోసిన ధాన్యం రాసులను సందర్శించి తేమ శాతాన్ని పరిశీలించారు.16.17 తేమ శాతం ఉన్న ధాన్యాన్ని తక్షణమే రైతుల వారిగాఐ సీరియల్గా కాంటాలు పెట్టాలని నిర్వాహకులకు సూచించారు.కొంత లారీల కొరత ఉండంతో ధాన్యం కొనుగోలు ఆలస్యం అయినట్లు రైతులకు వివరించారు.లారీ లోడ్ మిల్లో దిగుమతి కాగానే ట్యాబ్ ఎంట్రీ చేయాలన్నారు.ధాన్యం కొనుగోలు చేసిన రైతులకు సకాలంలో డబ్బులు ఎకౌంట్లో పడే విధంగా చూడాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం బానోతు రాములు,సీసీలు రుక్మిణి,చందులాల్, సీఏ రాణి,మహిళా సంఘాల సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## పాకిస్తాన్ ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య

**- ఉగ్ర దాడిని ఖండిస్తున్నాం.. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలి**

**- మరిపెడ జామా మస్జిద్ మౌలానా బది ఉజ్జమా**



మరిపెడ,ఏప్రిల్25(ప్రజాజ్యోతి):కాశ్మీరులో టూరిస్టులపై జరిగిన ఉగ్రదాడి యావత్ భారతదేశంపై జరిగిన దాడిగా భావిస్తున్నామని,అమాయక టూరిస్టులను బలిగొన్న పాకిస్థాన్ ఉగ్రవాద దాడిని ఖండిస్తున్నామని మరిపెడ జామా మసీద్ పెద్ద మౌలానా బది ఉజ్జమా తెలిపారు.మరిపెడ మండల కేంద్రంలో ఉన్న జామా(మర్కస్)మసీద్ కమిటీ సభ్యులు జమ్మూ కశ్మీర్లోని పహల్గామ్లో జరిగిన ఉగ్రదాడి కి నిరసనగా శుక్రవారం నమాజ్ ప్రార్థనలకు చేతికి నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రార్థనలు చేశారు.ప్రార్థనల అనంతరం గెస్ట్ హౌస్ ఎదురుగా గాంధీ విగ్రహం దగ్గర భారీ ఎత్తున ముస్లిమ్స్ పాల్గొని పాకిస్తాన్ ముర్దాబాద్,హిందుస్థాన్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా మజీద్ కమిటీ పెద్దలు మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం లో పాకిస్తాన్ ఉగ్రవాదులు టూరిస్టులపై విచక్షణ రహితంగా కాల్పులు జరపటం అమానవీయ ఘటన అన్నారు. యావత్ భారతదేశం కుల మతాలకతీతంగా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన సమయం అన్నారు.28 మంది పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను వెంటనే పట్టుకొని ఉరితీయాలని,ఉగ్రవాదాన్ని భూస్థాపితం చేయడంతోపాటు వారికి మద్దతిస్తున్న శక్తులకు గట్టి గుణపాఠం నేర్పాల్సిందేనని అన్నారు.ఈ కార్యక్రమంలో జామా మసీద్ సదర్ రజబ్ అలీ,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్, మాజీ కో ఆప్షన్ సభ్యులు మక్సుద్,యాకూబ్ జానీ,రిటైర్డ్ ఏఎస్ఐ అఫ్జల్ మియా, నవజవాన్ కమిటీ సభ్యులు సర్దార్, అబ్దుల్ సత్తార్,డాక్టర్ పాషా, మహబూబ్,సుభాన్,వలి,గౌస్, పాషా, మోమిన్ ఇతరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి



**రాయపర్తి, ఏప్రిల్ 25, ప్రజా జ్యోతి.** రాయపర్తి మండల కేంద్రంలోని మజ్జిద్- ఏ-నూర్ మసీదులో శుక్రవారం జుమ్మా నమాజ్ తర్వాత ముస్లిం సోదరులందరూ కాశ్మీర్లో జరిగిన ఉగ్రవాద దాడిలో మరణించిన 26 మందికి సంతాపం తెలియజేస్తూ ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని మరియు మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని వాళ్ళ కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఉగ్రవాద చర్య పట్ల తీవ్రమైన నిరసనను వ్యక్తపరచడం జరిగింది.

# కామ్రేడ్ ఊకె రామన్నకు విప్లవ జోహార్లు



**కొత్తగూడ ఏప్రిల్ 25 ప్రజాజ్యోతి:** కొత్తగూడ మండలం వేలిబెల్లి గ్రామంలో సిద్దబోయిన జీవన్ అధ్యక్షతన కా,,ఊకె రామన్న సంతాప సభ జరిగింది.ఈ సభలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు ఎస్కె మదర్ మాట్లాడుతు కా,,రామన్న ఎంచగూడెం గ్రామంలో పేద ఆదివాసీ తెగలో 1969లో జన్మించారని,రామన్న కు ఇద్దరు కొడుకులు,ఇద్దరు కూతుళ్ళు తన జీవిత భాగస్వామి 15సంవత్సరాల క్రితంలో మరణించిందని అన్నారు.1978లో కామ్రేడ్ పొలడుగు కృష్ణన్న నాయకత్వంలో పార్టీ సభ్యత్వం పొందారని,పార్టీ గ్రామ కమిటీ కార్యదర్శిగా,రైతు కూలీ సంఘం మండల,డివిజన్ నాయకుడు గా పనిచేశారని,సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ పార్టీ విప్లవ సిద్ధాంతాలకు, రాజకీయాలకు కట్టుబడి నమ్మి పనిచేశారని తెలియజేశారు.ఈప్రాంతంలో ఆనాడు వివిధ విచ్చిన్న కర శక్తులు చేస్తున్న దాడులను,దౌర్జన్యాలను,హత్యారాజకీయాలను ఎదిరించ దంలో కా,,రామన్న ముందుండి పోరాడాడని అన్నారు. ఆదివాసీ,పేద ప్రజలకు పోడు భూములు కొట్టించి సాగులో ఉన్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని పోరాటం చేశారు. గిరిజనులకు ప్రతి సమస్యలో రామన్న అండగా ఉన్నాడని అన్నారు.పోలీసు నిర్బంధాన్ని సైతం ఎదుర్కొని,అక్రమ కేసులు,జైలు జీవితం గడిపారన్నారు.తన స్వంత గ్రామం నుంచి కూతుర్లు,కొడుకులు జీవిస్తున్న వేలుబెల్లి,చిలకమ్మ నగర్ గ్రామాల్లో నివసిస్తున్నారు.ఈ క్రమంలో అనారోగ్యంతో తేది:13.4.2025న వేలుబెల్లిలో మృతి చెందాడు ఈరోజు కా,,రామన్న కు సంతాప సభలో నివాళులు అర్పించారు.కా,, రామన్న కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ పార్టీ శాఖల కొత్తగూడ సబ్ డివిజన్ కమిటీ నాయకులు కె, భాస్కరరెడ్డి,ట్టేబోయిన రామచంద్రు,గుండె శ్రీను,వల్లపు సాంబ రాజ,గొగ్గెల రాంబాబు,గట్టి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి, ఏప్రిల్ 25, ప్రజా జ్యోతి.** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శుక్రవారంరాయపర్తి మండలం వంకుడోత్ తండా గ్రామంలో వంకుడోత్ నితిన్ ఇంట్లో హనుమాన్ పూజ ప్రత్యేక కార్యక్రమం లో పాల్గొన్న ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమం ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, సంధి దేవేందర్ రెడ్డి, ఐత రామ్ చందర్, చందు రామ్, నేతవత్ శ్రీధర్,స్థానిక పార్టీ నాయకులు సజ్జన్, గోపితదితరులు పాల్గొన్నారు.

## లక్షలాదిగా తరలి వెళ్దాం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి చేద్దాం

**-మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.**




**రాయపర్తి, ఏప్రిల్ 25, ప్రజా జ్యోతి:** బిఆర్ఎస్ రజితోత్సవ సభకు భారీగా తరలివెల్లె సభను విజయవంతం చేద్దామని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.వరంగల్ జిల్లా రాయపర్తి మండలం బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయం లో శుక్రవారం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్ అధ్యక్షత న రజతోత్సవ సభ. కోసం జన సమీకరణ కొరకు పార్టీ ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించిన.రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.ఈ కార్యక్రమం లో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ పార్టీ ఇంచార్జి లు, తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీర్ ఉగ్రదాడి మృతులకు జర్నలిస్టుల నివాళి

## ఉగ్రదాడిని ఖండించిన టీయూడబ్ల్యూజే-ఐజేయు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి),ఏప్రిల్ 25:**జమ్మూ కాశ్మీర్‌లోని పెహల్గాం వద్ద అమాయక ప్రజలపై జరిగిన ఉగ్రదాడిని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ టీయూడబ్ల్యూజే-ఐజేయు తీవ్రంగా ఖండించింది. ఇది పిరికిపంద చర్య అని యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షుడు బుర్ర సంపత్ కుమార్ అన్నారు.దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని బస్ స్టాండ్ వద్ద అంబేడ్కర్ విగ్రహం ముందు టీయూడబ్ల్యూజే-ఐజేయు జర్నలిస్టులు కొవ్వొత్తులు వెలిగించి మృతి చెందిన పర్యాటకులకు నివాళు లర్పించారు.ఈ సందర్భంగా బుర్ర సంపత్ కుమార్ మాట్లాడుతూ అమాయక పౌరులపై జరిగిన ఈ దాడులు బాధాకరమని, సమాజానికి ఎంతో నష్టం కలిగిస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి దుఃఖంలో పాలుపంచుకుంటున్నామని చెప్పారు.ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా దేశాభివృద్ధికి,మానవత్వానికి వ్యతిరేకమని ఆయన స్పష్టం చేశారు. మత విద్వేషాలను రెచ్చగొట్టే వారిని గుర్తించి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శాంతియుత వాతావరణం నెలకొల్పడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబాలకు ఈ కష్ట సమయంలో ధైర్యాన్ని ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నామన్నారు.ఉగ్రవాదానికి వ్యతిరేకంగా అందరూ కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.జమ్మూ కాశ్మీర్‌లో శాంతియుత వాతావరణం నెలకొనాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు చింతకింది చంద్రమొగిళి,గుడ్ల శ్రీనివాస్,యండీ.గౌస్ పాషా,ప్రవీణ్ రెడ్డి,వీరమల్ల విద్యాసాగర్ రావు,పంది కుమార్,ముత్యాల కృష్ణమూర్తి,కొలిపాక కృష్ణ,మోదుంపల్లి సాగర్,ఈదునూరి జైపాల్,తిరుమల సురేష్,మోలుగూరి కమల్,జాపతి సంజీవ్,కన్నూరి ఆంజనేయులు,యండీ.ఇబ్రహీం,మాజీద్ పాషా,యండీ.వలీ పాషా,తిరుపతి,కొలిపాక సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# హిందూ పర్యాటకులపై మారణహోమానికి నిరసనగా ర్యాలీ

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), ఏప్రిల్25:**జమ్మూకాశ్మీరులోని పహల్గావ్ వద్ద హిందూ పర్యాటకులపై మారణహోమానికి పాల్పడ్డ ఇస్లామిక్ ఉగ్రవాదుల చర్యకు నిరసనగా భారతీయ జీవిత భీమా ఏజెంట్లు శుక్రవారం బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడుతూ, పర్యాటకుల మతం అడిగి మరీ హిందువులను చంపడం హేయమైన చర్య అని వాపోయారు. ఉగ్రవాదుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూనే, దేశంలో ఉంటూ ఉగ్రవాదులకు సహకరిస్తున్న వారిని సైతం ఏరివేయాలని ప్రధాని నరేంద్రమోదీని డిమాండ్ చేశారు. ఏజెంట్ల ర్యాలీ అయ్యప్ప దేవాలయం కూడలి నుండి, అమర్ నగర్, శివాలయం, జెండా చౌరస్తా మీదుగా కమాన్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏజెంట్ల సంఘం అధ్యక్షులు సాగి ప్రసాదరావు, రంగు సుధాకర్, ప్రధాన కార్యదర్శి సుభాష్ తివారి, కోశాధికారి ఎడ్ల లక్ష్మణ్, జోనల్ ఉపాధ్యక్షులు ఎల్లంరాజు హన్మంత్ రావు, డివిజన్ ఉపాధ్యక్షులు యెల్లంకి శ్రీనివాస్, మంతెన కృష్ణ, బూర్ల గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.




## క్లౌడ్ కంప్యూటింగ్ విభాగంలో డాక్టరేటు

**పెద్దపల్లిజిల్లాప్రతినిధి,(ప్రజాజ్యోతి),ఏప్రిల్25:**ఇన్వెస్టిగెటింగ్ ది పొటెన్షియల్ అఫ్ బ్లాక్ చైన్ టెక్నాలజీ ఇన్ ఎంజ్యూరింగ్ డాటా ఇంటిగ్రిటి అండ్ సెక్యూరిటీ ఇన్ క్లౌడ్ కంప్యూటింగ్ అంశంలో పెద్దపల్లివాసికి డాక్టరేటు దక్కింది. జిల్లాకేంద్రంలోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో అసోసియేట్ ప్రొఫేసరుగా విధులు నిర్వర్తిస్తున్న కొంతం శ్రీధర్ హర్యాణ రాష్ట్రంలోని నీలం యూనివర్సిటి నుండి డాక్టరేటును అందుకున్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ, అనేక యేళ్ళుగా సదరు అంశంలో పరిశోదనలు చేస్తున్నట్లు తెలిపారు. తన కష్టానికి తగిన గుర్తింపు రావడం ఆనందంగా ఉందని శ్రీధర్ తెలిపారు.



# శ్రీ సూర్య ధన్వంతరి ఆలయంలో ఘనంగా కుంకుమ పూజలు

**-అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు**

**-కుంకుమ పూజలో పాల్గొన్న మహిళల కు లక్కీడ్రా ద్వారా అమ్మవారి శేషవస్త్రం**

**అమ్మవారి వాహనం అయిన గుడ్లగూబ ప్రతి రోజు అమ్మవారి దర్శనము చేసుకుంటుంది ఇది ఈ ఆలయ ప్రత్యేకత**

**జగిత్యాల టౌన్, ఏప్రిల్ 25, ప్రజాజ్యోతి:**

చైత్ర మాసం పురస్కరించుకుని ఈ సంవత్సరము నాల్గవ శు క్రవారం రోజున శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం నందు వెలసి యున్న మాతా ధన లక్ష్మిదేవి మాత సేవలో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి వారి అధ్వర్యంలో కుంకుమార్చన మరియు లలితా సహస్ర నామాల స్థోత్ర పారాయణం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాతలు అధిక సంఖ్య లో పాల్గొని అమ్మ వారికి ఒడి బియ్యం సమ ర్పించి కుంకుమ పూజ లు నిర్వహించారు ఈ విశేష పూజల అనంతరం లక్కీ డిప్ ధార ఒక మహిళను సెలెక్ట్ చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రంతో ఆలయ పూజారి అధ్వర్యంలో ఆశీర్వచనములతో సత్కరించారు ఈ కుక్కమ పూజలను ప్రతి శుక్రవారంనాడు చేస్తాము అని నిర్వాహకులు తెలిపారు అలాగే ప్రతి శుక్రవారం అమ్మవారి ప్రసాధంగా మాతలకు ప్రసాద వితరణ చేస్తాము అని తెలిపారు.అలాగే మాతలు అందరు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించ వచ్చు అని అన్నారు ఈ సమర్పించిన ఒడి బియ్యాన్ని అన్నప్రసాదా కార్యక్రమంలో వాడటం జరుగుతుంది అని అన్నారు.**ఈ దేవాలయం నకు విచ్చేసేటువంటి భక్తులు సంప్రదాయ** దుస్తులు **ధరించి నుదుటన బొట్టు పెట్టుకొని,మహిళలు జడవేసుకొని రావాలి అని నిర్వాహకులు తెలిపారు** అలాగేఈ దేవాలయము యొక్క సప్తమ బ్రహ్మోత్సవములు వచ్చే మే నెలలో 08.05.2025 గురువారం నుండి 12.05.2025 సోమవారం వరకు జరుగును అందులో భాగంగా 11.5.25 ఆదివారం రోజున అమ్మవార్ల కళ్యాణ మహోత్సవము జరుగును అని తెలిపారు. ఈ బ్రమోస్తవాలలో విచ్చేసినటువంటి భక్తులకు అన్న ప్రసాదం వితరణ ఉంటుంది అని తెలిపారు అలాగే మాతలచే అమ్మవారికి సమర్పించిన ఒడి బియ్యాన్ని కూడా అన్న ప్రసాదంలో వినియెగించబడును అని అన్నారు,ఈ రూపకంగా









ఇలా సమర్పించడం ద్వార మీవంతుగా మీరు కొంత మందికి అన్న ప్రసాదం పెట్టిన వారు అవుతారు అని అన్నారు.ప్రతి శుక్రవారం రోజు సూర్య ధన్వంతరి దేవాలయములో కుంకుమ పూజలు జరుగుతాయి దీనికి ఎలాంటి రుసుము లేదు అని అన్నారు కుంకుమ పూజకు కావలసిన పూజ సామాగ్రి దేవస్థానం వారు సమకూర్చుతాము అని తెలిపారు అన్ని కార్యక్రమంలలోఅధిక సంఖ్యలో భక్తులు మహిళా మణులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయగలరు అని ఆలయ నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమము లో నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్. డాక్టర్.వడ్లగట్ట రాజన్నఆర్గనైజింగ్ సెక్రెటరి వొడ్నాల శ్రీనివాస్,ధర్మకర్తలుజిభారతాల రాజసాగర్ఆలయ అర్చకులుచిలుకముక్కు నాగరాజు మరియు మహిళా సమితి సభ్యులు వొడ్నాల లత,సాయి రాణి, విజయ, పద్మావతి, సుమన, దేవి, భారతి భక్తులు పాల్గొని విజయవంతం చేశారు.

# టిఆర్ఎస్ ప్రభుత్వంలో దళితులకు తీవ్ర నష్టం జరిగింది

## ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు న్యాతరి శ్యాంసుందర్

**సుల్తానాబాద్, ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి):**

అసలు ఏం సాధించారని సిల్వర్ జూబ్లీ పేరుతో రజతోత్సవాలు నిర్వహిస్తున్నారని ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు న్యాతరి శ్యాంసుందర్ ధ్వజమెత్తారు. శుక్రవారం శ్యాంసుందర్ విలేకరులతో మాట్లాడుతూ బి ఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేసి మూడు సంవత్సరాలు కావస్తున్న, సిల్వర్ జూబ్లీ ఎలా అవుతుందని ప్రశ్నించారు. 10 సంవత్సరాల బి ఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల మయంగా మార్చి అవినీతి అక్రమాలకు పాల్పడి విదేశాలలో ఆస్తులు సంపాదించుకున్నది నిజం కాధా నిలదీశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల మనోభావాల మేరకు అట్టడుగు వర్గాలైన బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాలు తెలంగాణ ఉద్యమంలో తమ ప్రాణాలను విడిచి తెలంగాణ సాధిస్తే, అధికారంలోకి వస్తే మొట్టమొదటి ముఖ్యమంత్రిని దళితున్ని చేస్తానని మోసం చేసి కెసిఆర్ ముఖ్యమంత్రి గా పది సంవత్సరాలు పరిపాలించి 3500 కోట్ల మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని దివాలా తీసే విధంగా అప్పుల మయం చేసి రాష్ట్రాన్ని దరిద్రంలోకి నెట్టారని ఆరోపించారు. దళితున్ని ముఖ్యమంత్రి చేయకపోగా దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానని ఎక్కడ ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. అంతేకాకుండా అప్పటి దళితఎమ్మెల్యే రాజయ్యను ఉప ముఖ్యమంత్రి చేసినట్టు చేసి వెంటనే తొలగించడం ఎంతవరకు సమంజసం అని నిలదీశారు. టిఆర్ఎస్, పార్టీనా లేక బి ఆర్ఎస్ పార్టా రెండింటిల మీ పార్టీ ఏదో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలియ చెప్పాలని న్యాతరి శ్యాంసుందర్ డిమాండ్ చేశారు. నీళ్లు నిధులు నియామకాల పేరుతో తెలంగాణ రాష్ట్ర యువతను మోసం చేసిన అప్పటి సీఎం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో వేల కోట్ల రూపాయలను దుర్వినియోగం చేశారని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలర్పించిన కుటుంబాలకు భరోసా కల్పించి ఉద్యోగ అవకాశం కల్పిస్తానని ఏ ఒక్కరికి ఉద్యోగం ఇవ్వలేదని స్పష్టం చేశారు. దుబాయ్ కి పంపిస్తానని మోసం చేసినట్లు కాదని, కెసిఆర్ కుటుంబం జైలుకు వెళ్లడం ఖాయమని న్యాతరి శ్యాంసుందర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అంటే అట్టడుగు వర్గాల ఎస్సీ ఎస్టీ బీసీల పార్టీ అని సామాన్యుల పార్టీ అని శ్యాంసుందర్ స్పష్టం చేశారు.



స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వాన్ని సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని, వరంగల్లో చేస్తున్న సిల్వర్ జూబ్లీ రజతోత్సవాలతో ప్రజలకు ఒరిగేది ఏమీ లేదని కేసీఆర్ మాయ మాటలు తెలంగాణ ప్రజలు నమ్మరని పేర్కొన్నారు. లిక్కర్స్ స్కామ్ లో ఇప్పటికే కేసీఆర్ కుమార్తె ఎమ్మెల్సీ కవిత జైలుకు వెళ్లి వచ్చిన సందర్భాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని, రానున్న రోజులలో తిరిగి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటిని సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని, రైతు సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తోందని, అభివృద్ధిని చూసి ఓర్వలేక బి ఆర్ఎస్ పార్టీ నేతలు లేనిపోని విమర్శలు చేస్తే ప్రజలు విశ్వసించరని, రానున్న స్థానిక సంస్థలతోపాటు సర్పంచ్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తారని న్యాతరి శ్యాంసుందర్ తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర ఐటి పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రాష్ట్రాన్ని ఐటి రంగంలో ముందుకు తీసుకువెళ్లడానికి రాత్రనకా పగలనకా నిద్రాహారాలు మాని కృషి చేస్తున్నారని, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఇప్పటికే పెద్దపల్లి నియోజకవర్గాన్ని కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేసి చూపెట్టుతున్నారని, రానున్న రోజులలో తెలంగాణ రాష్ట్రం వీరి సారధ్యంలో అనేక అభివృద్ధి సంక్షేమ పథంలో ముందుకు వెళుతుందని తెలిపారు.